4169

ప్రబుద్ధాంధ్ర

సచిత్రమాసపత్రిక



కీర్తిశేషులైన రావుబహద్దర్ కందుకూరి వీరేశలింగము పంతులుగారు

సంవత్సర చందా ౧-౦-౦ ౬ ౧౨ సంపాదకుడు

వార్షిక సంచిక ౦-౮-౦ డిశంబరు ౧౯౩౭ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రూ.	అ.
తేనెచినుకులు	౦	౮
పాలతరగలు	౦	౮
గోగితము	౦	౨
పైడిశెడి	౦	౨
ముద్దు	౦	౪

పూజాపుష్పమాలవారివి

దాశరథి	౦	౮
బాష్పబిందువు	౦	౮

రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

వ్యాససంగ్రహం	౩	౮
గద్యచింతామణి	౧	౮
బాలకవిశరణ్యము	౧	౮
వ్యాసావళి	౧	౦
ఆంధ్రకవిత్వవిధిషక్కుల భాషాభేషజము	౧	౦

వ్యాసకుటీరంవారివి

జన్మభూమి నాటిక	౦	౪
ప్రేమాంజలి—పంచమదంపతుల చరిత్రం		౫
శుభోదయము	౦	౩
శ్రీ వివేకానంద సందేశము	౦	౨
మంగళాశరము	౦	౧౪
తూలిక	౦	౧౦
ఆత్మజ్యోతి	౦	౮
సంధ్య	౦	౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

మాలపల్లి	౩	౦
నాయకురాలు	౧	౦
సంగీతజాపకాని	౦	౧
పోది	౦	౧
భావతరంగాలు	౦	౧
హరిజన నాటకము	౦	౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

నాగాభంగము	౦	౧౨

గోల్కొండ పత్రికవారివి

గోల్కొండకవుల సంచిక	౨	౦
ఉచ్ఛల విషాదము	౦	౧౨
రెడ్డికులనిర్ణయచంద్రిక	౧	౪
సంఘోద్ధరణము	౦	౬
కర్నూలు రాజవంశావళి	౦	౨
రఘునాథ్	౦	౧౬

మానేమంద రామారావుగారివి

భారతీయ విద్యాచరిత్రము	౦	౧౨
శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర	౧	౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము	౧	౪
ప్రాచీనాంధ్రనావికజీవనచారిత్రం	౧	౦

కవితాసమితివారివి

వైశాఖ—వార్షికసంచిక	౧	౦
ఉత్కృ—అపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

పూలమాల—ఖండకావ్యాలు	౦	౪

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

వ్యాసావళి	౦	౪
తెనుగు వీణ, పాటలు—పద్యాలు	౦	౨

కూచి నరసింహంగారివి

ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩

నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

సాహసిక—నవల	౧	౦

సహదేవ సూర్యప్రకాశరావుగారివి

మునిమాపు	౦	౧౨
వకుళమాల	౦	౧౨

డా. స్వర్ణపల్లిగారివి

వినోదశిల్పము	౧	౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందరి	౧	౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

చతుర్దశమనుచరిత్ర	౦	౮
సుభాషితములు	౦	౧

పార్నంది రామశాస్త్రిగారివి

శ్రీమహాభారత విమర్శ	౦	౮

రాయసం శేషగిరిరావుగారివి

కౌశికమాయా (నాటకం)	౦	౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

నాటకోపన్యాసములు	౦	౧౨

సాహితీ సమితివారివి

సఖ. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨

డా. శఠకోపాచార్యులుగారివి

జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ)	౩	౦
శౌశాంకవిజయము	౦	౧౦

మొసలికంటి సంజీవరావుగారివి

బక్సారుయుద్ధము చరిత్ర	౦	౧౨
ఔరంగజేబుపాదుషా	౦	౧౨
సింధుబాహుకథలు	౦	౫

మునిమాణిక్యం నరసింహారావుగారివి

కాంతం కథలు	౧	౦
నేనూ మాకాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦
ఉపాధ్యాయుడు	౦	౮

రెం. లక్ష్మీనరసింహంగారివి

హృదయవిహంగము	౦	౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౮
Age of Mahabharata	1	0

చెలికాని సత్యనారాయణగారివి

జడగంటలు	౦	౮
రహస్యరేఖ	౦	౮
చక్రపాణి	౦	౮

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

వోటు	౦	౧౦
మూగరాజా	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర		౮
ప్రపంచచరిత్ర (గ్రీసు) ౧ మొదలు ౩ భాగాలు భాగం ౧౩	౦	౮
నాలుగవ భాగము	హాజరులేదు	
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6

మార్కండేయభవనం వారివి

సచ్చిదానందం (యునివర్సిటీ పోటీకి పంపిన నవల)	౧	౦
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨

వెంపటి సత్యనారాయణగారివి

అక్బరు సార్వభౌముడు	౦	౮

వలయువారు. కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

వేలు పిక్చేర్సు వారి

శ్రీ కృష్ణలీలలు

(తెలుగు టాకీ)

ఈ ఫిలిము మదరాసు, బెజవాడ, ఏలూరు నగరములందు ప్రదర్శింపబడి అనేక వేలమందిని ఆకర్షించుచున్నది.

ఈ నెల 7 వ తేదీనుండి విజయనగరం, విశాఖపట్టణములలో ప్రదర్శింపబడనున్నది.

తెలుగులో ఇట్టి సర్వాంగసుందరముగ తయారుకాబడిన ఫిలిము యింతవరకు వచ్చి యుండలేదు.

మదరాసు బ్రాడ్వేటాకీసులో జరుగు ప్రదర్శనములకు అనేక వేలమందికి టిక్కెట్లు దొరుకుట దుర్లభముగా నున్నది.


ముఖ్యపాత్రధారులు

వేమూరి గగ్గయ్య	...	కంసుడు
పారుపల్లి సుబ్బారావు	...	వసుదేవుడు
పారుపల్లి సత్యనారాయణ	...	అక్రూరుడు
గోవిందరాజుల వెంకట్రామయ్య		ఉగ్రసేనుడు
మాష్టర్ రాజేశ్వరరావు	...	శ్రీకృష్ణుడు
శ్రీరంజని	...	దేవకి
రామతిలకం	...	యశోద

మదరాసులో ఇంతవరకు యేఫిలిమునకుగూడ యింత జనసముదాయము వచ్చియుండలేదు.


ఒక్కపరి వీక్షింపుడు!

వీక్షించి సంతోషస్వాంతులు గండు!!



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౦ డిసెంబరు ౧౯౩౫ ౧౨ వ సంచిక

రామమూర్తిపంతులుగారితో ౩౬ గంటలు



నవంబరు యిరవైమూడో తేదీ, శనివారం, సాయంత్రం, రమారమీ యెనిమిది గంటలవేళ, పర్లాకిమిడీలో, నేను, రావుసాహెబు శ్రీగిడుగు వేంకటరామమూర్తిపంతులు గారి యింటికి వెళ్లాను. ఇరవైఅయిదో తేదీ, సోమవారం, ఉదయం, అలాగే యెనిమిది గంటలవేళ, మళ్లీ, అక్కణ్ణుంచి బయలుదేరాను.

ఈ ౩౬ గంటలకూ నేను వెలకట్టలేను. నాజీవితంలో, యింతవరకూ, నేనలాంటి సమయం గడిపి యెరగను. యిక ముందుకూడా గడపబోను.

పంతులుగారి కటాక్షవీక్షణం నామీద ప్రసరించినంత సేపూ యేదో అపూర్వశక్తి యొకటి నాలో జాగరితం అవుతూ వున్నట్టు తోచింది. తెనుగుభాషను గురించిన సమ్యగ్జ్ఞానం నామెదడులో సంచితం అవుతూ వున్నట్టు కూడా అనిపించింది.

ఆంధ్రదేశానికి నూత్నసందేశం వెలువడ్డ ఆగదిలో కూచుని వుపదేశం చేస్తూ వుండగా పంతులుగారి దివ్యదర్శనం చేసుకున్నాను. నాజన్మ సఫలం అయింది.

నేను వెళ్లాటప్పటికి, పంతులుగారు, టేబిలుముందు కూచుని ఫలాహారం చేస్తున్నారు. "రాజమంద్రీనుంచి యెవరో వచ్చా" రని శ్రీమతి శ్రీ, అన్నపూర్ణమ్మగారు మనవిచెయ్యగా వారు, వెనక్కి తిరిగిచూశారు. వెంటనే నేను నమస్కారం చెయ్యగా అందుకున్నారు; గాని నన్నానవాలుకట్టలేకపోయారు.

రాజమహేంద్రవరంలో వారికి సన్మానం జరిగాక మళ్లీ నేనదే వారి దర్శనం చెయ్యడం.

ఇది యిలాగే జరుగుతుందని నేను చేతిలోనే వుంచుకుని వున్న కార్డు అందించాను. వెంటనే వారు, గభీమని లేచి "అలాగా? చాలా సంతోషం" అంటూ నాభుజం మీద తట్టి, కొంచెం దూరంలోవున్న కుర్చీ తెచ్చివేసి కూచోమన్నారు. నేనే అది తెచ్చుకోనా లని ప్రయత్నించాను; గాని ఆపులిపంజాలలో వున్న కుర్చీని నేను స్వాధీనపరుచుకోలేకపోయాను.

నన్ను చూశారు. అప్పటిదాకా ఫలాహారం చేస్తూ, వూసిపోడానికి మూలుగుతూ వున్న పంతులుగారు, గ్రాంథికవాదులలో కొమ్ములు తిరిగినవారి తప్పుడు రచనల ప్రస్తావన ప్రారంభించారు.

అవి గ్రాంథికవాదుల అపప్రయోగాలే కాదు, అర్థం లేని ఆక్షేపణాలే కాదు, కుట్రలే కాదు, కుత్సితాలే

కాదు, అశక్తదుర్జనత్వాలే కాదు—అది అఖండగోదావరీ నిండుప్రవాహం.

ఈకారణంవల్ల, తరవాత, పదినిమిషాలలో పూర్తి కావలసిన ఫలాహారానికి ముప్పావుగంట పట్టింది.

తరవాత నేను భోజనం చేసి వారితోకూడా మేడమీదికి వెళ్ళాను.



ఆగదిలో నాకిచోట [illegible] వున్న [illegible] లు. ఒకచోట [illegible] లో వున్న [illegible]. ఒకచోట ప్రా[illegible]. ఒకచోట [illegible] నుగు [illegible]. [illegible] గూట్లో [illegible], [illegible] డం, [illegible], [illegible], [illegible] భాషల [illegible] టువులు.

వారిమెస్లో, శరీరం అంతా [illegible] వున్న [illegible].

[illegible] లో [illegible] స్థానాలు [illegible] యుద్ధరంగంపు లక్షణాలు [illegible] గా వున్నాయి.

మళ్ళీ [illegible].

బ్రహ్మశ్రీ ([illegible] రామచంద్ర) కవిగారి [illegible] వచ్చింది.

వెంటనే లేచి, పంతులుగారు, [illegible] వసారాలోనికి తీసుకువెళ్ళి, గదిముంచిమీద వున్న [illegible] డు తాటాకు పుస్తకాలూ చూపిస్తూ "కవిగారికి విశాఖపట్నం జిల్లావారు షష్టిపూర్తి మహోత్సవం చెయ్యడం బాగానే వుంది; కాని వారి ఘనతకా గౌరవం చాలదు. వారి పేర, ఎలమంచిలిలో, బోర్డు యాజమాన్యం కింద గాని, విశాఖపట్నంలో మునిసిపాలిటీ పెత్తనంలో గాని వొక పుస్తకభాండాగారం స్థాపించి, రిజస్టరీ చేయించేటట్టయితే నేనీ తాటాకు పుస్తకాలన్నీ ఆ భాండాగారానికిస్తాను. సీతాపతి యింటలో లేకపోవడం మీరు చూస్తూనే వున్నారు. విశాఖపట్నం వెళ్ళి నేనా మహోత్సవం [illegible] చూసుకలసినవాణ్ణే నా[illegible] కదలలేని స్థితిలో వున్నాను. మీరు వెళుతున్నారు కనుక యీసంగతి మీమాటలతో మహాసభలో చెప్పండి" అని సెలవిచ్చారు.

తరవాత, వారి యీ సందేశం, నేను విశాఖపట్నంలో మహాసభలో ప్రకటించాను.

అంతవరకే నేను, కవిగారు గొప్ప పండితులని యెరుగుదును; కాని పంతులుగారి యీ సందేశంవల్ల నాకు కవిగారి పదవి మరింత మహోన్నతంగా కనపడింది.

ఇవాళ, తెనుగుదేశంలో, ఆంధ్రపండితుల తారతమ్యం తెలుసుకోవాలంటే, అందుకు రామమూర్తిపంతులుగారి నిర్ణయం వొక్కటే ఆధారం.

తరవాత శ్రీశైలలింగంపంతులుగారి శిలావిగ్రహం సంగతి వచ్చింది. "రేపది రాజమహేంద్రవరంలో మహో

త్నవంతో ప్రతిష్ఠించబడుతోంది కదా మీరిలా వచ్చే శాకేమని పంతులుగా రడిగారు. "ప్రబుద్ధాంధ్ర నన్నింటో వుండనివ్వడం లేదని రాసి చూపించాను. "ఔనౌను. మీ ప్రచారం సంగతి విన్నాను. ప్రబుద్ధాంధ్రకు, సంపాదకుడు నెలకు యిరవై రోజులచొప్పున ప్రెస్సుబిల్లూ పేపరు బిల్లూ పూర్తిగా చెల్లక పోతూవుండడం దేశీయుల గాఢనిద్రకు నిదర్శనం. అయితే: ఈ వూళ్లో మీరు మాయింటో జపచెయ్యడం బాగా లేదు. ఏమంటే? అన్నివిధాలా మా కీవూళ్లో వెలి. ఈ వూరి తాపీపనివాడేనా మా యింటో పని చెయ్యడానికి రాడు. వస్తే, తరవాత, కింగ్రాక్ట్ సూరాజాగారి పోష్యవర్గంలోవారూ వాణ్ణి చేరనివ్వరు. పెంకు లమ్ముకునే వాడు మాకు పెంకు లివ్వడు. ఇస్తే వాడిక వర్తకం కట్టిపెట్టుకోవాలి. రాజాగారితో సంబంధం వున్న పెద్దమనుష్యు లెవరూ మాయింటికేసి కూడా చూడరు. ఎక్కడేనా కనపడితే దూరంగా తొలిగిపోతారు. మాకే గాక మరికొందరికి కూడా యిలాంటి చిక్కు లున్నాయి. మీరు మరోచోట జప పెట్టుకుంటే కొంత పని జరిగివుండు" నని పంతులుగా రన్నారు. దానికి నేను "తమ దర్శనం కోసం వచ్చాను. మరేమీ పని లేదు. వచ్చాను కనక యివరకే తమ ద్వారా సందాదారులై వున్నవారిని చూస్తాను." అని రాసి చూపించాను. పంతులుగారు సంతోషించారు; కాని "మాటలవల్ల పనులు జరుగుతాయా? సరే మరీ. కష్టించండి. దేశీయులు మీ సేవను గుర్తిస్తారు. కొంతవరకు గుర్తించి కూడా వున్నారు" అని చెబుతూ మళ్ళీ వీరేశలింగం పంతులుగారి ప్రస్తావన అందుకున్నారు.

"వీరేశలింగం పంతులుగారు పండితు లనడానికి వీలు లేదు; కాని పండితులే చెయ్యవలసిన పను లెన్నో చేశారు. వారు చేసిన పనులు మరెవ్వరూ చెయ్యలేకపోయారు కూడాను. వారు, చివరికి, నావాదం అంగీకరించారు. వెంటనే వారి ఆనందాశ్రమంలో వర్తమానాంధ్ర భాషాప్రవర్తకసమాజం యేర్పరచబడ్డది. దానికి పంతులుగారే అధ్యక్షులు. అప్పటికి వారు ఆంధ్రకవుల చరిత్ర సంస్కరిస్తున్నారు. మద్రాసుప్రయాణం త్వరలో కూడా వున్నారు. "ఈ పని పూర్తి కాగానే నేనీ సమాజం పని శ్రద్ధగా చేస్తా"నని చెబుతూ వారు మద్రాసు వెళ్లారు; కాని కొద్దిరోజుల్లోనే వారక్కడ కాలం చేశారు. ఈ సంగతు లన్నీ తెలుపుతూ శిలావిగ్రహప్రతిష్ఠకు ప్రధానపురుషు లైన పెద్దాడ సుందరశివరావుగారికి నేను జాబు రాశాను. వారు దాన్ని ఆ సభలో చదువుతారని నమ్ముతున్నా" నన్నారు పంతులుగారు.

అప్పటికి రాత్రి పదిగంటలు దాటింది. పంతులుగారింకా మాట్లాడగలిగే ఓపిక్తే వున్నారు; కాని ప్రయాణపుబడలికవల్ల నా కంతకు ముందే నిద్రమత్తు ప్రారంభమయి వుంది. అది చూసి, వారు, నాకు "పడుకో"మని సెల విచ్చారు.

నవంబరు ౨౮:—

సూర్యోదయం అయేటప్పటికే పంతులుగారు కాలకృత్యాలు తీర్చుకుని సిద్ధంగా వున్నారు. మరో అరగంటకి నేను లేచాను. మాతృశ్రీగా రిచ్చిన కాఫీ పుచ్చుకుని యిద్దరమూ మేడమీదకి వెళ్లిపోయాము.

పంతులుగారు, నన్ను, రెండో గదికి తీసుకువెళ్లి ఉత్తమప్రబంధా లున్న బీరువా తెరిచారు. భారతం, భాగవతం, రామాయణం, మనుచరిత్రాదులు— ఏవి తీసినా పరిష్కర్తల తెలివితక్కువ సవరణలు ప్రతి పేజీలోనూ గుర్తుపెట్టబడివున్నాయి. కవిసార్వభౌముని శ్రీకృష్ణభారతం కనపడింది. ఎర్ర పెన్సిలుతో గీటుపెట్టని పంక్తి కనపడలేదు. వావిలాల వాసుదేవశాస్త్రిగారి ఉత్తరరామచరిత్ర కొత్తకూర్పు కనపడింది. అక్షరం అక్షరానికీ గీట్లున్నాయి. ఒకచోట శాస్త్రిగారు "పాసి పోసగదు" అని వాడారు. అది చూపించి, నవ్వుతూ "శాస్త్రిగారికి పొసగుధాతువు అర్థం తెలవదు. దాని ప్రయోగం అసలే తెలవదు. అయినా వుత్తరరామచరిత్ర తెనిగించారు. అయితే: వారి రచనలో వ్యాకరణదోషాలు కుప్పలుగా వున్నాయి. తెలిసివుంటే వారు వాటిని వాడారని నేను చెప్పగల" నన్నారు పంతులుగారు.

[illegible] సూర్యారాయుడుగారి ప్రస్తావన వచ్చింది. “శబ్దరత్నాకరం [illegible] నాకు మాట్లాడి” అని చెబుతూ [illegible], [illegible]. మొదటిది [illegible] తీసుకున్న శబ్ద రత్నాకరం [illegible].

[illegible], [illegible] దారంలో [illegible] కిట్ల [illegible]. [illegible], [illegible] [illegible] మాత్రం వున్నాయి. [illegible] దులో [illegible] శబ్ద [illegible] చాలా కష్ట మయింది. ప్రతీపేజీలోనూ అచ్చుభాగం కంటే పెన్సలుతో రాసిన భాగమే హెచ్చుగా వుంది.

అని మళ్ళీ యథాప్రకారంగా కట్టేస్తూ పంతులుగా రిలా చెప్పారు.

ఇద్దరమూ నుంచునే వున్నాం. “తమరు కూచోండి” అని కుర్చీ దగ్గిరికి లాగాను; కాని “నుంచుని మాట్లాడడమే నాకలవాటు” అంటూ వారలాగే వుండి మాట్లాడారు.

“ఇటీవల నేను, శబ్దరత్నాకరం మరో ప్రతి కూడా కొని, తెల్లకాగితాలు చేర్చి బైండు చేయించివున్నాను; కాని యీప్రతిని నేను నాప్రాణంకంటే యెక్కువ భద్రంగా కాపాడుకుంటున్నాను. ఒకప్పుడొక సన్నివేశం తటస్థించింది. ఒక సందర్భంలో మరికొన్ని పుస్తకాలతోపాటు దీని కూడా పట్టుకొని రాజమహేంద్రవరం వెళ్ళాను. అక్కడ డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి యింటో [illegible]. [illegible] పూర్తి అయాక ఇంటికి వచ్చి చూడగా పెట్టెలో శబ్దరత్నాకరం కనపడలేదు. ప్రయాణం తొందరలో అది అక్కడే వుండిపోయింది. అది లేకపోవడంవల్ల నాకు మతిపోయింది. అందుచేత “అది మళ్ళీ నాచేతికి వచ్చేదాకా నేను భోజనం చెయ్యను” అని నేను శపథం తొల్చాను. ఈ సంగతి తెలుపుతూ వెంటనే సీతాపతి నారాయణరావుకి టెలిగ్రామిచ్చాను. దానికి నారాయణరావు “అవును. అది యిక్కడ కనపడింది. వెంటనే పార్శలు చేసి పంపేశాను. ఈపాటికి సగం దారిలో వుంటుంది” అని బదులు తంతి కొట్టాడు. అప్పుడు మావాళ్లు, బోధించి, బతిమాలగా నేను భోజనం చేశాను. అయితే: ఈపుస్తకం అంటే నాకింత శ్రద్ధ యెందుకో మీకు తెలుసునా?”

[illegible] అనుగుతూ, పంతులుగారు, మరింత దగ్గిరగా వచ్చి తమ [illegible] చేతులూ నాభుజాలమీంద వేసి వూపుతూ—[illegible]—

“[illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] చెయ్యాలనుకున్నా. [illegible] చెయ్యాలి [illegible] నేనీశరీరం విడిచిపెట్టను. ఇది నాయిచ్చ [illegible] గా జరిగేదు.........ఆంధ్ర సాహిత్యపరిషత్తుయొక్క స్థితిగతులు మీకు బాగా తెలుసు. జయంతి రామయ్యగారు దాని చిగుళ్లన్నీ చిదిమేశారు. ఇప్పటికీ చిదిమేస్తూనే వున్నారు. అది పూర్తిగా గిడసబారిపోయింది. దాని కింక యెదుగుబొదుగులు లేవు. అది యిక చిగిర్చదు. పుయ్యదు. కాయదు. ఫలించదు. ఇక రామయ్యగారు ఆశపెట్టుకుని వున్నదల్లా సూర్యరాయాంధ్రనిఘంటువు. దేశం కనిపెట్టుకుని వున్నది దానికోసమే. అయితే: అది శబ్దరత్నాకరంమీద యింప్రువుమెంటు తప్పన స్వతంత్రం కాదు. సమగ్రం అంతకంటె కాదు. నిర్దుష్టం కానేకాదు. కాపడానికి తగిన సన్నివేశాలక్కడ లేనే లేవు. అది అచ్చులో వుందని తెలుస్తోంది. కనక యెప్పటి కేనా బయటికి వస్తుంది. నేను దానికోసం యెదురుచూస్తున్నాను. వచ్చీరావడంతోటే దాన్ని నేను ముక్కా-చెక్కా కింద చితక్కొట్టేస్తాను. అందుకోసమే యీశబ్దరత్నాకరం యింత జాగ్రత్తగా వుంచాను. దీన్ని అనుసరించి వెడుతుంది కనక అది, దాన్ని విమర్శించాలంటే దీనిమీద రాసివుంచిన నోట్సు చాలా అవసరం. తరవాత దీనిపని తీరిపోతుంది. ఇంతపని చేస్తేగాని కృతకాంధ్రంయొక్క దౌర్బల్యమూ, దౌర్భాగ్యమూ దేశీయులకు పూర్తిగా బోధపడవు. నిఘంటువు రాయడానికెలాంటివారు పూనుకోవాలో, వారి హృదయం యెంత విశాల మయినది కావాలో, సంకుచితభావాలతో పూనుకుంటే అది యెలాగ నిరర్థకం అయిపోతుందో, జీవద్భాషను విడిచిపెట్టి నిఘంటువు రాయడం యెంత శవాలంకరణమో దేశీయులకు బోధ

పడడం చాలా అవసరం. ఏది జరిగినా యేది జరగక పోయినా నేనిది మాత్రం చేసి తీరతాను. మీరు చూస్తారు"

పంతులుగా రీమాట లుచ్చరించాటప్పుడు వారి ముఖంమీద దివ్య తేజస్సు మెరిసిపోయింది.

తరవాత పంతులుగారు, కర్చీలో చేరబడి వాక్కు ష్టానికి చిత్తాన్ని సమాహితం చేసుకున్నారు. ఈలో పుగా నేను పలకమీద వొక ప్రశ్న రాసి వారి కందిం చాను.

నారచన లెంతో వుబలాటంతో చదివే ప్రియమి త్రులు, భాసరాజు వేంకటకృష్ణారావుపంతులుగారు నాలు గైదు సూత్లు నాకొక సలహా చెప్పివున్నారు; కాని దాన్ని నేనింతవరకూ అంగీకరించలేకపోతూనే వచ్చాను. అయితే: ఇటీవల రామమూర్తిపంతులుగారికి రాసి యీవిషయం పరిష్కరించుకోవా లనుకుంటూ—దీనిసం దర్భంలో కూడా శ్రద్ధచెయ్యలేకపోయాను.

"రాశాను"

"క్రోసెడు దూరం"

"బాగావుంది"

"అది చూసి వొకడు"

ఇలా రాయడం మంచిది కాదంటారు కృష్ణారావు పంతులుగారు. "వ్రాశాను" "క్రోసెడుదూరం" "బాగా వుంది" "అది చూసి ఒకడు" అనకూడదా అంటారు వారు. "అసలు వ్యావహారికభాషను ప్రవేశపెట్టిన రామ మూర్తిపంతులుగారు మీరు రాసినట్టు రాస్తారా?" అని కూడా అడిగారు.

రామమూర్తిపంతులుగారికి నేను రాసి చూపించిన విషయం యిదీ. దీనిమీద పంతులుగా రిలా సెల విచ్చారు.

"సుబ్రహ్మణ్యశాస్త్రి రాసినట్టు రామమూర్తి రాయడు. రామమూర్తి రాసినట్టు సుబ్రహ్మణ్యశాస్త్రి యెందుకు రాయాలి? కృష్ణారావుగారిని మీ రిలా అడ గండి. నేనడగ మన్నా నని మరీ అడగండి. ఇందులో వున్న కీటు కేమిటంటే? నేను రాయ మన్నది శిష్ట వ్యావహారికం. శిష్టు లందరూ "రాశాను" అంటారు కాని "వ్రాశాను" అనరు. అనకపోతే లోపమున్నా లేదు. నేను గ్రాంథికంలో పుట్టి పెరిగాను. ఆవాసన యింకా నన్ను వదలలేదు. పూర్వులు వ్యాఖ్యానాలు వగైరా లలో వాడిన శబ్దాలను వాడడమే నా కలవాటయింది. మీరు శిష్టవ్యావహారికాన్ని స్వీకరిస్తున్నారు. అది చాలా మంచిపని. నేనలా రాయకపోయినా మిమ్మల్ని ఆక్షేపించను. మీ రచనలలో జాతీయత వుంది. మీరు వాడే శబ్దాలవల్ల ఆ జాతీయత కేమీ భంగం కలగడం లేదు. "శిష్ట వ్యవహారంలో వున్న భాష వాడాలి" అని మీరు జ్ఞాపకం వుంచుకున్నంతకాలమూ మిమ్మల్ని నేనే మీ ఆక్షేపించను"

ఈ సమాధానం కృష్ణారావుపంతులుగారి కిష్ట మవు తుందో కాదో నేను చెప్పలేను; కాని నాకు మాత్రం చాలా వుత్సాహం కలిగించింది.

ఈ సమయంలో "వంట అయింది" దని మాతృశ్రీ గారి దగ్గిరనుంచి కబురు వచ్చింది. మడికట్టుకుని యిద్ద రమూ భోజనాలగదిలోకి వెళ్ళాము.

భోజనానంతరం మళ్ళీ మేడమీదకి వచ్చాము. పంతు లుగారు ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీ వగైరా పాశ్చాత్య భాషల గ్రంథా లున్న బీరువా తెరిచారు. అందులో వున్న నన్నీ భాషాతత్వశాస్త్రానికీ, వ్యాకరణానికీ, ఆయా వాఙ్మయాల చరిత్రలకూ సంబంధించిన గ్రంథాలు. నేను యాదాలాభంగా వొక పుస్తకం తీశాను. విప్పి చూడ గా అది ఫ్రెంచి భాషాతత్వశాస్త్రానికి సంబంధించిన గ్రం థం. చాలా విలవయింది. ప్రామాణ్యం కలది కూడా నూ. అందులో వొక పేజీ అంతటా పెన్సులుతో పెట్టిన కొంకిరిబొంకిరిగీత లున్నాయి. ఇదేమని నేనడిగేటానికి ముందే, పంతులుగారు, వాటిని చూపిస్తూ యిలా చెప్పారు.

"మీరు, నాకుమారుడు సూర్యనారాయణ నెరుగు దురు. అతని కుమారుడు—పదేళ్ళవాడు—మీ రెరుగుదురు. రాజమహేంద్రవరంలో జరిగిన ఆధునికాంధ్రసభలో అధ్యక్షులవారి టేబిలుమీద కూచుని దీక్షి

తులుగారి లీలాసుందరి కథ చదివాడు. ఏం? బాగా జ్ఞాపకం......? వాడు గీశాడు ఆగీతలు, నే నోనాడు దీక్షగా నొక పుస్తకం చదువుతున్నాను. పక్కనికూచుని యెప్పుడు తెరిచాడో యిది చల్లగా గీసేస్తున్నాడు. నేను చూశాటప్పటికి కొంత పేజీ నిండిపోయింది. కాస్త ఆలస్యమయితే మరో పేజీకూడా అయిపోవును. అయితే: నన్ను చూసి, వాడు, తెల్లపోయాడు. ఏం చెయ్యను? పుస్తకం గొప్పది. చేసిన పని కలిసిరాంది. చేసినవాడు మనవాడు. కోపం వచ్చింది; కాని వాత్సల్యంలో లీనం అయిపోయింది. చెయ్యెత్తాను; కాని వేళ్లు వాడి ముంగురులు సవరించాయి. ఇంకేముంది? చట్టటేనే పోయాను. గదమాయించనే లేను. కళ్లెర్రచెయ్యడం కూడా చేతకాదు. కాని కొంతసేపటికి గాంభీర్యం తెచ్చిపెట్టుకొని "శ్రద్ధగా చదువుకుంటావనుకుంటే,—ఈపుస్తకం చదవనీకుండా చెయ్యనీకూడా చదువుకుంటావనుకుంటే—ఇప్పుడీపుస్తకమే చదువుతానంటే నిన్నప్పుడు కొట్టను. ఏం? ఏమంటావు...?" అన్నాను. దీంతో వాడికి ప్రాణాలు కుదుటపడ్డాయి. వెంటనే—వాడు చాలా చురుకైనవాడు లెండి. ఉచితానుచితాలు బాగా తెలిసినవాడు చెప్తాడు. ఏమీ సందేహం లేదు. వెంటనే నా చేతులూ వాడించి "చదువుకుంటా" నన్నాడు. నా మనస్సెక్కడ నుంచి లో మునిగిపోయిందో పోయింది. హృదయం ఆనందమగ్నమయిపోయింది. వెంటనే వాణ్ణి వొళ్ళోకూర్చుండబెట్టుకొని దగ్గరగా కౌగిలించుకొని "వెళ్ళి ఆడుకో" అన్నాను. వాడికి కూడా భయం పోయి వుత్సాహం కలిగింది. వెంటనే గెంతులువేస్తూ గంతులేస్తూ కిందికి వెళ్ళిపోయాడు. నా పెద్దపిల్లవాడు గుర్నాథరావు దగ్గరికి వచ్చి నప్పుడు "నన్నండీ నేను చదువుకునే పుస్తకం యింటిలో వుంది కదా?" అంటూ వుంటాడు, నాకేమీ సందేహం లేదు. వాడు అంతటివాడవుతాడు"

ఈమాటలు చెప్పేటప్పుడు పంతులుగారి కళ్ళల్లో ఆనందం సుడితిరిగిపోయింది.

తరవాత వొక్క అరగంటదాకా ఆమాటా యీమాటా చెప్పుకున్నాము. ఆసమయంలో డాక్టరు పోచిరాజు వైకుంఠంపంతులుగారూ, కెంబావి శ్రీనివాసరావుపంతులుగారు వచ్చారు. నలుగురమూ డాబామీద కూచున్నాము. పంతులుగారు వారికి నాసంగతి స్వయంగా చెప్పారు. నేను రాసిన ప్రేమపాశం సంగతి యెత్తుకుని దానినిగురించి వారితో చాలా ప్రీతితో మాట్లాడారు. మరికొంతసేపటికి పంతుళ్లవా రిద్దరూ కచేరీలో పని వుండి వెళ్లిపోయారు. రామమూర్తి పంతులుగారు చెప్పగా వారి వెనకనే నేను వూళ్లోకి వెళ్లాను.

నలుగురు యువకులు కొత్తగా చందాదారు లయినారు. డాక్టరు పోచిరాజు వైకుంఠంపంతులుగారు ౫-౦-౦ విరాళం యిచ్చారు. శ్రీ. భాస్కరరామచంద్రరావు (ఉలవభద్ర) వారుగారూ, కెంబావి శ్రీనివాసరావుపంతులుగారూ విరాళాలు వాగ్దానం చేసి "వారం పదిరోజుల్లో పంపుతా" మన్నారు.

పొద్దు గూకింది. చీకటి పడింది. బసకి వచ్చాను. పంతులుగారు లఘువుగా ఫలాహారమూ, నేను భోజనమూ చేశాము.

మళ్ళీ యథాప్రకారంగా మేడమీదకి వెళ్ళాము.

ఎందరో పండితుల ప్రస్తావన వచ్చింది. పంతులుగారు, ఆపండితుల అపప్రయోగాలు వివరిస్తూ ఎంత విలువయిన పాఠాలో చెప్పారు.

మాటల్లో మాట మన తెనుగువారి దేశసేవ ప్రస్తావన వచ్చింది. ఎన్నో సంగతులు వెళ్ళిపోయాయి. ఈ సందర్భంలో పంతులుగారు హృదయవిదారకమైన వొక సంగతి సెలవిచ్చారు.

అది తలుచుకుంటే యిప్పటికీ వొళ్లు జలదరిస్తోంది.

ఓఢ్రుల దురాక్రమణం సందర్భంలో మనం చూపిన ఔదాసీన్యంవల్ల—కాంగ్రెస్సుపేర ప్రదర్శించిన చచ్చు ఔదార్యంవల్ల శుద్ధాంధ్రసోదరీసోదరులు సుమారు మూడులక్షలమంది ఓఢ్రరాష్ట్రంలోకి లాగివెయ్యబడ్డారు.

దీనివల్ల వచ్చిన ఆపత్తేమిటంటే?

మనతోపాటు మెజారిటీసౌకర్యా లనుభవించవలసిన మూడులక్షల తెనుగువారు ఓఢ్రుల పంజాలో చిక్కు-

కుని మైనారిటీలో పడిపోయారు. తద్వారా—యిక్కడ—మనకి కూడా అరవలమొదట మైనారిటీ వచ్చింది.

ఇంతే కాదు.

దీనివల్ల మానధను లైన శ్రీరామమూర్తిపంతులు గారికి, నమ్మి, ప్రాయం అంతా గడిపిన వూళ్లో—పది వేలు పోసి కట్టుకుని యాభై యేళ్లనుంచి కాపరంవున్న యింటో వుండే యోగం లేకుండా పోతోంది.

సంగ తేమిటంటే?

౧౯౩౬ వ సంవత్సరం ఏప్రిల్ నెల మొదటి తేదీని పర్లాకిమిడిపట్నం ఒఢ్ర రాష్ట్రంలో చేరిపోతుంది. అయితే పంతులుగారు ఒఢ్ర రాష్ట్రీయపౌరు లనిపించుకోడాని కిష్ట పడడం లేదు.

వారు సెలవిచ్చిం దిదీ.

"కొన్ని గడియలలో ఒఢ్ర రాష్ట్రీయచ్ఛాయ అలుముకుంటుం దనగా, నేను, పర్లాకిమిడి విడిచిపెట్టి మద్రాసు ప్రెసిడెన్సీలోకి వచ్చేస్తాను. అయితే పర్లాకిమిడి స్టేషనులో రైలెక్కను. పాతపట్నం వెళ్ళి, ఏటిలో స్నానం చేసి, పర్లాకిమిడి మళ్ళీ మద్రాసుప్రెసిడెన్సీలో చేరితే తప్ప లేక పోతే ఆవూళ్లో—బతికివుండగా నేనా వూళ్లో అడుగు పెట్ట నని కంకణం కట్టుకుని రైలెక్కుతాను. అయితే: రైలెక్కి యేవూరికి వెళ్లడం? ఈవృద్ధాప్యంలో నా కెక్కడ సుఖంగా వుంటుందీ? భాషాపరిశ్రమ చేసుకో డానికి నాకేవూళ్లో అవకాశా లున్నాయో?"

పంతులుగారు తల వూపుతూ ప్రశ్నార్థకంగా చూశారు.

వెంటనే నేను, మారాజమహేంద్రవరం దయచెయ్య వలసిం దని ప్రార్థించాను. "మావూళ్లో గౌతమి పేరిట పెద్ద పుస్తకభాండాగారం వుంది. మీకుమారుడుగారు మావూళ్లోనే వుద్యోగంలో వున్నారు. తాను గీతలు గీసిన ప్రింటు పుస్తకం పెద్దపెరిగాక చదువుతా నని మాట యిచ్చిన మీ మనమడుకూడా మావూళ్లో వున్నాడు. మీశిష్యపరమాణువులం మేము కూడా వున్నాము. గోదావరి వొడ్డు కావా లంటారా, ఇన్నిస్‌పేటలో వుండండి. విశాల మైన వీధులతో జనసమర్దం లేని స్థలం కావా లంటారా దానవాయిగుంటలో వుండండి, దీక్షితులుగారు షష్టిగడియలూ మిమ్మల్ని కనిపెట్టుకునే వుంటారు. గౌతమీభాండాగారం దగ్గిర కూడా చాలా మంచి యిళ్లున్నాయి. మీయిష్టం. రాజమహేంద్రవరమే మీరు దయచెయ్యాలి" అని నేను మరీమరీ కోరాను.

పంతులుగారు తలవూపారు. బాగుం దన్నారు. ప్రస్తుతం అంతకంటె మంచిది కనపడ్డంలేద ని కూడా అన్నారు.

విశాఖపట్నంలో, కవిగారి షష్టిపూర్తిమహోత్సవ సభలో వుపన్యసిస్తూ, సభలో కూచునివున్న ఉద్దేశరు పాలకోడేటి గురుమూర్తిపంతులుగారినీ, అగ్రాసనంలో వున్న న్యాయపతి సుబ్బారావుపంతులుగారిని సంబోధించి నేనీ సంగతి చెప్పాను.

పంతులుగారి శపథం విన్నప్పుడు నిజంగా నాకా శరీరం ఆవశం అయినట్లయిపోయింది.

ఏమనుకుంటే నేముందీ?

తెనుగువా డిప్పుడు భావదాస్యంలో మగ్గిపోయి ఆత్మగౌరవం యెరక్కుండావున్నాడు. పామునోట్లో వున్న కప్ప కబళించే దోమగా వున్నాడు.

ఆరాత్రి నాకు సరిగా నిద్రపట్టలేదు.

మర్నాడు—యిరవై అయిదో తేదీ వుదయం పది గంటలవేళ పంతులుగారికి పాదాభినందనం చేసి, మాతృశ్రీగారికి కూడా సమస్కారాలు చెప్పుకుని, ఆవృద్ధ దంపతుల దీవెనలు శిరసావహించి, స్టేషనుకి వచ్చి రైలెక్కాను.

రైలుకూడా నాలాగే మందకొడిగా వుండి పదిమిది గంటలకు పర్లాకిమిడిలో బయలుదేరింది పదకొండుగంటక నౌపడా స్టేషను చేరింది.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

అహల్య

వెంపటి నాగభూషణంగారు ఎం. ఏ.

ఒకసారి... పొరబాటు—

రెండవసారి... గ్రహపాటు—

మూడోసారైతే... అలవాటు !—

ఈ లౌకికన్యాయం గౌతమునికి అనుభవం లోనికి వచ్చింది. కేవలము వైదికుడైన ప్రజాపతి, ప్రజనన విన్యాసమూపక్రమానచేసే అవకతవకలు చాలనట్లు, అంద చందాల నన్నీ కుదించి కరువుగ బోసి, అహల్యను తయారుచేశాడు. సరస్వతితో సంసారగోష్ఠితో, బుద్ధి రానడంచేత కాబోలు, ఈమారు కూతురిమీద కన్ను వేయడం మానివేసి, మామగారి అధికారం చెలాయిం చుదామనే కులాసాతో, గౌతముడికి కన్నె ధారపో శాడు ... ఆఅమ్మాయి — అహల్య ... అత్తవారింటికి వెళ్ళింది.

మనుగుడుపుల ముచ్చటలన్నా తీరకమునుపే, గౌత ముడు మళ్ళా తపస్సులోకి దిగిపోయినాడు. భార్య ఉన్నది కనుక—సమిత్కుశాహరణార్థమన్నా బయలు దేరే అవ సరం లేక—తనేకి యోగనిష్ఠలో పనలూ రేయీ కూడా ఏకంచేసి... నిస్పందుడుగా కూర్చున్నాడు. కాని—నవ వసంతవికాసంలో, పిచ్చిన వలపుసొలపుతో—ఆనవోధ కాలు ముడుచుకొని, కదిరి కూర్చోలేకపోయింది... దేవేంద్రుడు, దొరికిన అవకాశం వ్యర్థపుచ్చకుండా— కౌమారహరుడై, అహల్య అనాఘ్రాత యౌవనాన్ని— ధన్యంచేశాడు... సరిగా, నిధువనావసానానికే, అక్కడ, గౌతమునికి కూడా, బాహ్యస్మృతి వచ్చింది; ఎదుట భార్య కనబడలేదు; వెదుకడానికి ఓపికలేక, దివ్యదృష్టి ఆనలాతో, కలయ పెదకాడు. వసివాళ్ళాడుతూన్న అహ ల్య—విడువలేక, విడువలేక—విడిపోతున్న దేవ రాజూ !—గోచరించారు. ఇక—కొత్తపెళ్ళికొడుకుకు, కోపం ఆగలేదు. ప్రాకృతుడిలాగా—తన వుండాతన మంతా మరచిపోయి—అక్కడకు పరుగెత్తాడు. అడుగు నిలపడం వ్యవధిగా, ఇంద్రుణ్ణి శపించాడు : శచీపతికి, ఒళ్ళంతా... అవే!... తర్వాత, అహల్యవైపు తిరిగి ఏదో అనబోతున్నాడు. ఇంతలో, మామగారు—బ్రహ్మ— సత్యలోకంనుంచి, గౌతమాశ్రమంలో, మనోజవంతో ఊడి పడ్డాడు. అల్లుడిని ప్రసన్నుని చేసుకొంటూ:—"బాబూ, చాలా కష్టపడి, తెలివితేటలన్నీ వినియోగించి, ఇంత చక్కని అమ్మాయిని—లోకైకసుందరిని—తయారు చేశాను. కుమ్మరికి ఒకయేడు, గుదియకు ఒకపెట్టు అన్న మాదిరి, నీశాపాయుధంతో, అంతా వ్యర్థం చేస్తావా ఏం? ఇంకో విషయం కూడా గమనించు :—

"పనడంపుం జిగివాతెరన్ సుధయు రంభామోహన స్ఫూర్తి యూరువులన్—మందగతిన్ సితేభవిభుతీ రున్—దంతసంపత్తి విబ్రవిలాసంబు—తగన్, స్వవస్తు చయవిభ్రాంతిన్, సురాధ్యక్షుడీ ననలామేకొనె, నేరి కేలకినియన్... నాతప్పె గాక ఇంతయున్."

—కనుక, నామీద గౌరవంపాటించు. అమాయకపు పడుచు—ఇదే మొదటి తప్పు. నీవు ఆగ్రహిస్తే ఎలాగ? రెండు మూడు పొరబాట్లు చేసినా, ఏదో సర్దుకుపోవాలి గాని!"—అని, ఈధోరణిలో, కొంచెం భావకవిత్వం మజాతో, కొంచెం లాలింపుతో, కొంచెం అనునయంతో,- అల్లుడికి నచ్చచెప్పి, అది ఓపెద్ద తప్పుకాదని బుకా యించి, కాపురం మళ్ళా నిలుపబెట్టి—తాను చక్కా బోయినాడు !... ఆ అమ్మాయిని, ఏమీ అనకుండా, పాపం, అమాయికంగా... తెలిసిచేసిన పనే అని తెలిసీ కూడా,... గౌతముడు, మామ మాటను మన్నించి ఊరుకున్నాడు, మెదలకుండా !—అహల్యకు, నెల మసి లింది: పతిలిని కన్నది......!

భార్యకు బాలింతతనం బడలిక తీరిన తర్వాత, ఓనాడు గౌతముడు సుముహూర్తం చూసుకుని, తన మీద కూడా, పంచబాణాల పదను పనిచేస్తుందని చూపిం చాడు!—మళ్ళా పురుడు వచ్చింది......ఆడపిల్లకు— అంజన అని పేరు పెట్టారు...ఇంద్రుడి కొడుకును కూడా, ఎబ్బెట్టు లేకుండా, కన్న కూతురుతో కలిపి, గారా బంగా పెంచుతున్నాడు, గౌతముడు !

—ఋతుస్నానం చేసి, పూజా పుష్పాలని సమకూరుస్తూ, ఉపవనకాసారపరిసరాల విహరిస్తూంది—గౌతమ ధర్మపత్ని......అప్పుడే ఉదయిస్తూన్న సూర్యుడు—ఆమెను చూసి, మనసు నిలుపుకోలేక పోయినాడు. తెల్లవాస్తూ, పద్మినీ విరహావ్యథ భిన్నుడు కావడంచేత, పడుచుపిల్ల కంట బడటంతోనే, వెనుక ముందు ఆలోచించకుండా—క్రిందికి వచ్చేసి......

—మొదట కొంచెం బెదిరించి—అహల్య. బలాత్కరిస్తే పెనుగులాడ ప్రయత్నించింది...కాని, చివరకు—ఈ క్రొత్త అనుభవం, ఆవేశంలో, పులకరించి, ఒళ్లు మరచి పోయింది!

"అంత రతాంత తాంత తనుడై యినుడింతికి దెల్పి వేగులాగింతయు, స్వాంతవీథిగని—యాడకు గౌతముడేగుదెంచి..."

—సూర్యుణ్ణి, గుక్క తిప్పుకోకుండా తిట్టేసి, శపించి,...అతడు ప్రాధేయపడగా శాపం చురుకు కొంత తగ్గించి—శాపమోక్షం అనుగ్రహించి,—నానాగలభా చేసి, వదిలిపెట్టాడు....భార్యను ఏమీ అనలేదు. మామగారి మాట మీద, ఈతప్పు కూడా కాచి ఊరుకొన్నాడు, రవిని గట్టిగా దబాయించడంతో, ఆమె కూడా హడలిపోయి ఉంటుంది, ఇక చాలా జాగ్రత్తగా—ఎన్నడూ చిరుతిండికి ఆసపడకుండా ఉంటుంది—అని అనుకొని:

—అమోఘ తేజము వృథా అయిపోతుందా?...ఈ పూరు, సకాలంలో...సుగ్రీవుడు ఉద్భవించాడు!

ఇద్దరు పరాయి మొగపిల్లలూ, ఒక స్వంతకూతురూ!—కాని, గౌతముడు ముగ్గురినీ సమానంగా, అరమరికలేకుండా చూసుకుంటూ, హాయిగాఉన్నాడు...అహల్య, సాధుగామారిపోయి, మనసు వీలైనంతవరకూ మార్చుకొని, వెనుకటి అనుభవాలు తలచుకొని పులకరించకుండా, భక్తితో, ఆపేక్షతో, పెనిమిటిని అనుసరించి ఉంటూన్నది......

ఇంద్రుడికి, తిరిగీ ఆమెమీద మనసు పోయింది. కథం తెలిసిఉన్నా, తనకైతే ఫర్వాలేదనుకున్నాడు...కనుకతోనే, తిరిగి ఆమెను లోబరచుకోవచ్చునని అనుకున్నాడు...కాని, పదేపదే కబురు లంపినా—లాభం లేకపోయింది. మనుసులో కోరిక ఉన్నప్పటికీ, ఇక ఎన్నడూ ఆలాటిపని చేయకూడదని అనుకున్నది అహల్య...అసలు, బెదిరిపోయి ఉన్నదేమో—ఒప్పుకోలేదు.

నిరాకరించినకొద్దీ శతమఖునకు—రెపరెప మరీహెచ్చింది. మంచిగా సందేశమంపితే సమ్మతించనప్పుడు,—ఏ ఉపాయంచేతనైనా సరే లోబరచుకోవలెననే పన్నాగంతో, అర్ధరాత్రాన తొలిజాము కూతకూసి—గౌతముడు స్నానార్థం వెళ్లిన తర్వాత, నిదురమబ్బుతో, సరిగా గమనించకుండా, ఇంటి యజమాని కదా అని, నిశ్శంకతో—ఒదిగి ఒప్పుకున్న—అహల్యను......

కొంత తడవకు,—ఎవరో, ఏమిటో తెలుసుకొన్నది...కాని ఏంచేస్తుంది. తలనని తలంపుగా కలిగిన అనుభవానికి పరవశ అయింది...భర్త వస్తాడేమో ననే భయంతో, తొందర తొందరగా ఇంద్రుణ్ణి—సాగనంపి— ఏమీ ఎరుగనట్లు నిదుర పోయింది!

కాని, వాళ్ల చిన్నకూతురు అంజన, ఇదంతా గమనిస్తూనే ఉన్నది. బ్రహ్మవాదిమైన గౌతమాపత్యం కనుక, పాపాన్ని కప్పిపుచ్చలేక,—తండ్రి రావడంతోనే అంతా చెప్పేసింది...అతను మండిపడి, భార్యను శిలవ పోమని—శపించాడు...

పునః అంతర్యత్ని అయిన అహల్య—తాను తెలిసి చేసిన తప్పుకాదనీ, అంతా ఇంద్రుడి కాపటికమనీ, చెప్పి, మన్నించి అనుగ్రహించమని, చాలాదీనంగా వేడుకొంది: కాని, అతడు ఒప్పుకోలేదు...కన్నీటిజాలుతో, గద్గద కంఠంతో—చిన్న పసిపాపని, గౌతముని చేతుల్లోకి అందిచ్చి—మిగతా పిల్లలతో బాటు సంరక్షించమని చెప్పి—శాయిగా మారి పోయింది!

"శతక్రతుదు...శతానందము లొంది పొంద, జననం బితడొందుట"—శతానందుడు—అనే పేరు పెట్టాడు, మహర్షి, ఇంద్రుడి రెండో కొడుకుకు—

—కావలసి వరించిన భార్యనే, అలా చేసినప్పుడు, ఎరువు తెచ్చుకున్న కొడుకుమీద మాత్రం మిగులుతుందా? ఆడపడుచును, తోడబుట్టినవాళ్ళు శపించారు. వాళ్లని

గౌతముడు శపించాడు!... అంతతో—ముగ్గురిపిల్లలతా లూకు బాధ్యతా—విడిపోయింది. మిగిలిన పసిపాపను—శతానందుణ్ణి—జనకరాజర్షి దగ్గర కొలువుకు కుదిర్చాడు.

చేతులు జోడించుకుంటూ, వెనువిరిగి చూడకుండా, హిమాలయం వేపు దోవతీశాడు, యకాయకీ. తీరికగా కూర్చుని, రాముడు ఎప్పుడు అవతరిస్తాడా—తాను తిరిగీ ఒక యింటివాణ్ణి ఎప్పుడౌతానా అని, తహ తహలాడి పో మొగలుపెట్టి ఉంటాడు, బహుశః, కమ్ముకొన్న క్రోధ జ్వాలలు కొసలు ముడిచిన తర్వాత!... సంయమి ప్రవరు డైనా, గౌతముడు మాత్రం, ఈ విషయంలో సామాన్య గృహస్థులాగానే ప్రవర్తించాడు!

* * * *

* * * *

(౧) శాపం తాకిడికి నొప్పింతా చిల్లులుపడి, శతానందుడు, తిరిగి స్వర్గం చేరుకునేందుకు మొగమోడి, గౌతమాశ్రమ పరిసరాల్లో తలదాచుకునేందుకు చూశాడు. కాని, శుద్ధ బ్రహ్మచారులైన శిష్యులందరూ, ఈ దృశ్యాన్ని చూస్తూ చెడిపోతూన్న సంగతి మహర్షి గ్రహించి, అక్కడనుంచి సాగనంపాడు బలవంతాన—అశ్వినులచేత వలసిన చికిత్సచేయించుకో మని.

(౨) వాల్మీకిరామాయణం ప్రకారం,—గౌతముడు—అహల్యను శిలాయి ఐ పొమ్మని—శపించలేదు. పాషాణ మారలేదు. కాని శాపవశాన, ఎవరికీ కనబడకుండా, ఆ దుమ్ములో అక్కడే పడియున్నది.

కాని పద్మపురాణంలో—"సాతతస్తస్య రామస్య పాదస్పర్శాన్మహత్మనః—అభూత్స్వరూపావనితా సమాక్రాంతా మహాశిలా—" అని స్పష్టంగాఉన్నది. రామాయణ వ్యాఖ్యాతల అభిప్రాయాలుకూడా—ఈవిషయంలో—పరస్పరమూ విరుద్ధంగా ఉన్నవి.

గిరీశబాబు "పాషాణి" లో అహల్య—మనిషికాదు, మనసు రాయి అయిందని విచిత్రంగా నిరూపించాడు. మాతృత్వసిద్ధి—స్త్రీ స్థితికి పరమావధి—అనే సిద్ధాంతాన్ని ఆధారంగా తీసుకుని. కాని అహల్య చీకటి తప్పు—బుద్ధిపూర్వకంగానే చేసింది—అని ఘట్టిగా అనడానికి వీలులేదు... రెండుసార్లు ఓపికపట్టి ఊరుకొని, చివరకు ఏదో పుట్టిమునిగినట్లు—శాపాయుధం ఝళిపించిన—గౌతముని చేతకూ—అట్టే అర్థంలేదు.

(౩) వాల్మీకి రచనలో—అహల్యకథ ఇంత విపులం గాలేదు. ఇంద్రుడు అంటుపరచినది— ఒకమూరేసని ముక్తసరిగా వదలిపెట్టేసినాడు: పైగా, శతానందుడు—గౌతముని ఔరసుడనికూడా— రామాయణోక్తం:— "అహల్యా జారః"—అనే విశేషణరూపం ఇంద్ర పర్యాయంగా—బ్రాహ్మణములలో—ఉన్నది. కాని, అహల్యకు క్షేత్రవిశేషమనే అర్థమే అక్కడ అనువర్తించేది. అదీకాకుండా, నైరుక్తుల ఇంద్రుడు—శతమన్యువు కాని, శతానందుడు కాడు......

* * * *

* * * *

అహల్యకథ అంతా విపులంగా— సమీరకుమార విజయంలో ఉన్నది!

శ్రీహర్ష, శ్రీనాథ, నైషధములు

ఉభయభాషాప్రవీణ దువ్వూరి సూర్యనారాయణమూర్తిగారు

ఇరువురును లోకప్రసిద్ధులే, ఉభయులుపాసించినది వాగ్దేవతయే. కాని "ముఖేముఖేసరస్వతీ" అన్ననుడి పైకవిషలకులకులయందు ఓంచించుచుండును. ఇందొకరు గీర్వాణభాషాయోషామతల్లికి పుత్రులు. మఱియొకరు ఆంధ్రవీరరాణి గర్భశుక్తి. ఉభయులును సమకాలికుల స్వప్రతిభాశేముషీ విశేషముచే దలలూపజేసినవారే. పవిత్ర నలచరిత్రమునే ప్రబంధరూపమున రచించి యుపవ్యుషితామృతమును భూలోకసహృదయకేదారముల వర్షించిన రెండుజలదములివి. బ్రతుకుదినములలో "అశేషశేముషీమోషమాషమశ్నామి" అని యహాయకత్వముగా నిరాడంబరమూర్తియై స్వర్ణపథమును జొరబడిన వారొకరు. "కవిరాజు కంఠంబుc గౌగిలించెనుగదా! పురవీథినెదురెండపొగడదండ" అని పొక్కి— యశ్రుభోజనముతో, చూడ నెడ దిక్కులేక, బిగిసిన యినుపసంకెలతో నమరపురి కరుదెంచిన వారొకరు. ఎట్లున్ననేమి? తమజన్మసార్థక మొనరించుకొన్నారు. తరించినారు. తేజోగోళమున పెన్నటికైన నీ రెండురిక్కలును కన్ను

మిరుమిట్లు గొలుపుచు మెఱసిపోవలసినదే గాని తిరోహితములు గానేరవు.

హర్ష నైషధమును దెనిఁగించినవాఁడు శ్రీనాధుఁడు. ఈ కృతుల విషయమీ వరకే కొన్ని విమర్శనములు బయలుదేరినవి. కాని వానికంటె నేరీతనైన కొన్ని నూతనాంశములఁ దెలుపు నూహతో నీ వ్యాసము వ్రాయఁబూనితిని. ఆ యంశములు గుణదోషములలో నెవ్వియో కావచ్చును. శ్రీయుత వేదం వేంకటరాయశాస్త్రి ప్రభృతులు కేవలము శ్రీనాధుని కృతిలో సచ్చటచ్చట నున్న గుణగణము నే లఘువుగా నేరి చూపించియున్నారు. తత్పరిశేషముగా "ప్రమాదోధీమతామపి" అన్నరీతిని మనసున నిడికొని యాంధ్రనైషధములోఁ గలలోటులను నాకుఁదోచిన రీతిఁజెప్పఁదలఁచితిని. గుణములనే చూపుటవారివంతు దోషములనే మాపుట నావంతునైన నగుగాక.

శ్రీనాధుని యాంధ్రీకరణము కవిత్రయము వారిభాషాంతరీకరణమువంటిది. సంస్కృతమూల మిరువదిరెండుసర్గలు. సర్గకు నూఱు దాటిన శ్లోకములున్నవి. కాని శ్రీనాధుఁడు "అభిప్రాయంబు గుఱించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యంబాదరించియు, శబ్దం బనుసరించియు, ననౌచిత్యంబు పరిహరించియు, రసంబుఁపోషించియు" నీగ్రంథము వ్రాసితినని ప్రతిజ్ఞ చేసియున్నాఁడు ఈతఁడు ప్రతిసర్గయందును నలువదిశ్లోకములకుఁ దక్కువ కాకుండ విడిచిపెట్టినాఁడు. అవన్నియుఁ బైనిషేధకత్వ్యలోఁ జేరినవే యని చెప్పుటసాహసము. దీనినిబట్టి యొకవంతు విడిచి రెండువంతులు తెలుఁగుచేసెనని యనవచ్చును. పెక్కుచోటుల రసవంతమైన ఘట్టములఁజొనిపి మెఱుంగులు దిద్దినాఁడు. విడిచినభాగములో విషయకదేశముల గ్రహించి యొకవిధముగా నీతని ప్రతిజ్ఞ నెఱవేరిన దని యుఁ జెప్పవచ్చును. లేదనియుఁ జెప్పఁదగును. ఏకదేశగ్రహణము చేయక మొత్తమును జూచినచో నీతనిపట్టుదల కొంతభ్రంశమైనదే యని నాయూహ. ఈ సంగతి యుదాహరింపఁగలను...

(1) అభిప్రాయంబు గుఱించుట.

ఈ విషయమై మూలములోని హృద్యములైన యభిప్రాయముల విడిచినను, జేర్పవలసినచోట సొంతముగాఁ జేర్చుకున్నను ప్రతిజ్ఞ నిర్వహింపఁజాలకపోయినట్లే గదా? స్థాలీపులాకముగా వీనిని పరిశీలింపుడు...

"హారేర్యదాక్రామిపదైక కేనఖం। పదైశ్చతుర్భిః క్రమణేపితస్యనః త్రపాహరీణామితి నమ్రితాననైః। న్యవర్తితైరర్ధనభః కృతక్రమైః"

ఇందు రమ్యముగా గుఱ్ఱముల గమనవైఖరిని జిత్రించినాఁడు. ఒక్కపాదముగలహరి (అనగా సూర్యుఁడు) యాకాశమంతయు నాక్రమింప మనమును హరియను పేరునుబూని (అనగా హరిపదశ్లేషచే గుఱ్ఱములు) నాలుగుపాదములు గలిగియుండి యాకాశమునందు గాదుగదా! నభోమధ్యమునుగూడ నాక్రమింపలేకపోయితిమి. సిగ్గుసిగ్గు. అని తలలు వంచుకొన్నవని భావము. ఈ తలవంపుగూడ నాజాతికి తగినలక్షణమే. దీనివలన భూమిమీద పాదములను మోపకయే వాయువేగ మనోవేగములతో నా గుఱ్ఱములు నిర్గమించుచున్నవని ధ్వని. మఱియొకటి.

"దినేదినేత్వం పరిశేధిశేధికం। పునఃపునర్మూర్ఛచతాఏమృచ్ఛచ
ఇతీవపాంథాన్ శపతః పికాన్ద్విజాన్। సఖేదమైక్షిష్టస లోహితేక్షణాన్"

ఇందు కోకిలకూత నెంతమనోహరముగా నూహించెనో? ఓ పాంథుఁడా! నీ వొకరోజుకన్న మఱియొకరోజు దిగనారిపొమ్ము. మూర్ఛలో మునిఁగిపొమ్ము. తాపము నిన్ను మాడ్చివేయుగాక. అని కోవెలకన్నెఱ్ఱజేసి పాంథుల శపించుచున్నదఁట. ఇట్టివి యెన్నియోగలవు. శ్లోకసంఖ్య మాత్రముదహరించెదను.

మొదటి సర్గలో—౨౫—౫౦—౬౧—౧౦౧ శ్లోకములు
రెండవ సర్గలో—౧౧—౧౯—౨౨—౨౭ ,,
మూడవ సర్గలో—౨౧—౨౩—౬౩—౧౧౧ ,,
నాల్గవ సర్గలో—౨౦—౨౧—౩౬...౧౧౬ ,,
ఐదవ సర్గలో—౫౩—౭౬—౭౯—౧౧౧ ,,

ఈ శ్లోకములు తప్పక తెనుఁగులో నుండఁదగినవని నా నమ్మకము ఇట్లె ప్రతిసర్గయందును నెంచిచూపవచ్చును. వీనినన్నిటిని విడిచినాఁడు. ఈ విడుమటలోఁ గూడఁ గొన్నిస్థలములలో నొకేవిషయమును రెండుపర్యాయములు చెప్పిన మూలశ్లోకముల విడిచియున్నాఁడు. ఇది ముఖ్యమైనదే మూడుఁడు......

"స్వకేళివేశస్మిత నిందితేందునో। నిజాంశదృక్తర్జిత పద్మసంపదః" ౧—౨౩.

"సరోరుహంతస్య దృశైవనిర్జితం। జితాస్మితే నైవవిధేరపశ్రియః కుతఃపరం భవ్యమహోమహీయసీ। తదాననస్యోపమితే దరిద్రతా" ౧—౨౪.

వీనియందు పైశ్లోకభావమునే రెండవదాని యందును వర్ణించినాఁడు. "పూర్వోక్తమర్థం పునరప్యాహ" అని వ్యాఖ్యాకారులు గూడ వ్రాసిరి. ఇట్లె మొదటిసర్గలో ౩౨-౩౩ శ్లోకములు భావైక్యముకలవగుటచే నొకదానిని విడిచినాఁడు. ఇయ్యది యభిప్రాయము గుఱించుటయే యగును. కాని యీ నియమము చివరవఱకు పరిగణించినట్లు కనఁబడదు. మూడవయాశ్వాసమున నింద్రునిచేఁ బంపఁబడిన దూతికలు దమయంతియొద్ద తమరాజు గుణములు మిక్కుటముగా వర్ణించుచుండ నామె వానిని వినలేక వారితో

"వేదములు నాల్గువేవేల। విభులఁబొగడ
మనము వొగడెడివారమే! । యనిమిషేంద్రు
వేఁడికొనియెదఁ జెగురాను। బోఁడి నిన్ను
హరిగుణస్తుతిసాహసి। క్యంబుమాను"

అని యున్నది. ఇందున్న మొదటి రెండుపాదములే మరల, ఆ ౩-౧౩౦ పద్యమున వెంటనే వచ్చినవి........

"శ్రుతినుతింపఁగ నీవు। నుతియించెదే? యింద్రు

నవనీ సాహసి । క్ష్మాంబుమాను"

ఈ ప్రసన్నోక్తిలో సిద్ధాంతమనేది చాలబాగుండెడిదే. మఱి యు నాటి [illegible] నాకమున కింద్రుని దర్శింపఁబోయిరి. అప్పు డింద్రుఁడు నారదు నిట్లు ప్రశ్నించెను........

"కొలఁదిం జేయు [illegible] మిలో । కిమును నుండి
నరపతులు [illegible] మునివరోత్త । నాకమునకు"

ఈ ప్రశ్నకు సమాధానము వెంటనే రాలేదు. ఇంద్రుఁ డదే పనిగా నారదుని నడిగినాఁడు. దాని [illegible] శ్రీనాధుఁడు ప్రస రుక్తి ఖండికకు తెనిగించినాఁడు.

"[illegible]
[illegible] । [illegible]"

ఇందు "[illegible]" [illegible] పైవానికల్లనే గమ్యము. [illegible] ప్రశ్నించెను. [illegible] దేహాంతరము [illegible] స్వర్గము. [illegible] కనుక ప్రకరణమందే [illegible] [illegible] పేమగు [illegible]. దీని వెనుక [illegible]

"[illegible] । [illegible] మునీంద్ర [illegible]
[illegible] నాఫలనూలులు" ౭ ౩_౧౧

[illegible] "యుద్ధమునఁ జచ్చి" [illegible] ప్రసన్నోక్తిమ గదా! ఇది శ్రీనాధుఁడు [illegible] పెంపు. ఆ వెనువెంటనే మఱల ప్రస [illegible]

"[illegible] భూముల [illegible]........
.........................[illegible] నేగి [illegible]
.........................[illegible] మా భవనంబులందుతా
[illegible] వాక్యవోత్తముల్"
౭ ౩–౧౧

[illegible]......

"[illegible] యోగా [illegible]
[illegible]..."

[illegible]. ఇది [illegible] మాత్రమును బాగు గా [illegible]. [illegible] లేనప్పు డిన్ని పర్యా యములు [illegible] శ్రీనాధుఁడు గమనించలేదు. ఇప్పుడు [illegible] వ్రాసినవ్రాతగా నాకుఁ దోఁచినది.

[illegible] నోపాలంభముఁ జేయుచు......

"కాదు! [illegible] । [illegible] మెరిఁగి
[illegible] । బులిగఁజేసె" ౨–౧౩౬

[illegible]. ఆ వెనుక మఱల

(౧) "[illegible] । హస్మెరింగి

(౪) విరులు నీకాయుధములు గావించినాఁడు" ౨_౧౩౭

పై యభిప్రాయమునే వ్రాసియున్నాఁడు. ఇట్టివింకను జూప వచ్చును. ముఖ్యముగాఁ దాను ప్రతిజ్ఞ చేసి యుండుటచే నిట్టివి రాకుండ వ్రాయవలసిన బాధ్యత శ్రీనాధునిపై నున్నది. ఇట్టివి శ్రీ హర్ష కావ్యమున కుప్పతెప్పలు.

(౨) అలంకారభూషణము.

అనఁగా మూలమునఁ గల యలంకారయుతశ్లోకములను విడి చినచో నీ ప్రతిజ్ఞ భంగమైన దన్నమాటే. అట్లని హృద్యములు కాని వానిని యవసరము లేనివానిని విడిచిన విడువవచ్చును. కాని రెండుమూడలంకారములుండిన శ్లోకములను త్యజించుట చింత్యము. అందు [illegible] కొనవలెను. చూడుఁడు.

"[illegible] భూమిపట కుట్టనోచితైః" స ౧_౫౯
"మహా[illegible] చక్రవర్తినః" స ౧_౬౧

ఇందు [illegible] శ్లేషాలంకారములు గలవు.

"[illegible] ముకుషః" ౧_౬౨

ఇందు [illegible] త్ప్రేక్షాలంకారము లున్నవి. ఇట్లే ద్వితీయ మున [illegible] శ్లోకమున [illegible] యోక్త్యదాత్త సమాసోక్తి రూపకాలంకారములును, తృతీయమున ౨౩ శ్లోకమున ధ్వనిసమా సోక్తులును, ౨౪ వ శ్లోకమున [illegible] త్ప్రేక్ష వ్యతిరేకములు ను, చతుర్థమున ౧౩ వ శ్లోకమున నుత్ప్రేక్షా[illegible]యోక్తులును, ఇట్లే సర్గలన్నిటియందు నలంకారములుగల శ్లోకముల ననువర్తింపలేదు. వీనికిరము [illegible] తత్తదలంకారములలోని యందములు వెల్లడిం చిన విస్తృతమగును. వీనినిట్టి నీరసి యలంకారభూషణ మెంత [illegible] యూహింతురు గాక......

(3) ఔచిత్యాదరము.

అనఁగా నీ యౌచిత్యమున్నది భాష ననుసరించియు తాత్కాలిక [illegible] దేశముల ననుసరించియు సభ్యత ననుసరించియు గూడ నుం డును. ప్రకృతము సంస్కృతగ్రంథమును పదిమందికి సుబోధముగు [illegible] తెనిఁగించుచున్నాఁడు గనుక సాధ్యమైనంతలోఁ [illegible] గలిగియుండవలెను. దానికిగాను శాస్త్రవిషయములను [illegible] వలెను. [illegible] సామాన్యముగాఁ [illegible] దమ [illegible] మామూలు. [illegible] లవసరమే దీనికి [illegible]. సర్వసామాన్యులకుఁ దెలియునట్లు భాషాం[illegible] ముఖ్యాదర్శముగ నిడికొన్న [illegible] వలెను. శ్రీనాధుడట్లు గాక తెనుగుప్రత్యయములు జేర్చి [illegible] వర్తించినాఁడు చూడుఁడు.

"ఇహాంకముషసి [illegible] రూప
ప్రయనియమితవాచా [illegible] సైషపృష్టః
[illegible] స్త్రీ [illegible]
[illegible] కోకిలోభూత్" ౧౯_[illegible]

"ప్రాతఃకాలము వాయసంబు ఫణినాపత్యోక్తశాస్త్రంబులో
తాతక్ స్థానులు చెప్పుడెన్ని................కోకిల
వ్రాతంబిచ్చెఁగుహీతహీయని........"

ఇది వ్యాకరణశాస్త్రపరిచయమున్నవారికే గోచరమయి యాపైని సంతోషమిచ్చును గాని సామాన్యులకేమియుఁ దెలియదు. ఇట్టిదే మఱొకటి,

"తత్రయామిత్యసజ్జ్ఞానం రాజసంసదిహాస్యతాం
ఇతితత్రగతోమాగా రాజసంసదిహాస్యతాం"

"యామితత్రేత్యసజ్జ్ఞాన। మమరశేష
రాజసంసది హాస్యతాం। రహతమాంసి
తత్రమాగాస్త్వమిగతో। ద్వాపరేణ
రాజసంసది హాస్యతాం। ప్రథమమనిరి"

ఇట్టి మహావేదాంతము పెద్దలుగొట్టుకొన్నను దెలియదు. శ్రవ్యకావ్యపఠనాకమునకిది యెంతమాత్రము పనికిరాదు. మఱియు

"అస్తివావ్యభార। మస్తికాశూహాలం
బస్తిఘర్మసలిల। మస్తికంప
మస్తిభయస్తి। హార్షమస్తి వ్యథం
బస్తివాంఛమయ్యె। నపుడు రతము"

ఇందు మూలమందు కన్న శ్రీనాథుఁ డొనర్చిన ప్రసన్నత యేమియులేదు. ఇట్టిదొక యందమని యాతని యాశయము కాఁబోలు. వీనిని యనుచితములని పరిహరించిన చాల బాగుండెడిది. ఏమియున. విషయమా! యసహ్యము. భాషా? కటువు. తాను వ్రాయునది శృంగారపదపూర్వనైషధము గాన నిట్టి వుండక తప్పదని యాతని యూహయేమో? ఇట్టిది కావ్యశోభాభంజకమని శ్రీనాథుని యభిప్రాయముకాదు. ఇంక

(4) శబ్దానుసరణము

అనఁగా మూలములోనున్న శబ్దములనే యనుసరించి సాధ్యమైనంతవఱకు మార్పులేక శ్రోత్రపదములఁ జొనపక యుండుట. ఈ మూలశబ్దానుసరణము శ్రీనాథుఁడు బాగుగాఁ జేయలేదు. ఏమందురా? డు, ము, వు, లు. ప్రత్యయములు జేర్చి దానిలోనున్న సమాసములను సమాసములే వ్రాసినాఁడు. ఒకశ్లోకమున నీశబ్దమున్నగాని, యా యందము, దానిలోని ధ్వని, దానిలోని భావావబోధము మఱియొకశబ్దము వలనఁ గలుగదన్నచో నట్టిశానిని విడువఁగూడదు. అట్లయేగాని రెండుమూడు పాదముల వఱకున్న సమాసములఁ దప్పక యట్లే యుంచుట సమరసము కాదని నాయూహ. దీనికితోడుగా నర్థము సులభముగాఁ దెలియని వానిని తప్పక మార్చవలెను. శ్రీనాథుఁడీ రెండువిధములుగాను నడువలేదు. చూడుఁడు...

"అశ్రాంత శ్రుతిపాఠపూతరసనావిర్భూతభూరిస్తవా
జిహ్వబ్రహ్మముఖౌఘవిఘ్నితనవస్వర్గక్రియా కేలినా"

దీనికి...

"వేదాభ్యాస విశేషపూతరసనా। విర్భూతభూరిస్తవా
సాదబ్రహ్మముఖౌఘవిఘ్నిత నవ। స్వర్గక్రియా కేలిచే"

ఇందు చివఱ తృతీయావిభక్తి ప్రత్యయమొందుదక్క ప్రసన్నత గానఁబడదు.

"గమికర్మీకృతనైక నీవృతః" దీనికి "గమికర్మీకృతనైక నీవృతుఁడనై" అని తెనిగింపు. అనఁగా "పొరుగుట" అనెడి క్రియనిట్లు ద్రావిడ ప్రాణాయామమువలెఁ జెప్పినాడు. ఇట్లే "గమికర్మీభూతనానానదీ" అని మరల చెప్పెను. "సదసత్సంశయ గోచరోదరీ"—"సదసత్సంశయ గోచరోదరిన్" అస్తినాస్తి విచికిత్సాహేతుశాతోదరిన్ "స్వోదరైకభృత్ కార్యకదర్యాం" "నిజోదరైకభృత్కార్యకదర్యతన్" చటుకాకు విడంబమ్ "చటుకాకు విడంబము" పంకసంకరవిగర్హితమర్హం "పంకసంకరవిగర్హితమర్హము" ఇట్లున్నవి. ఇందు కొన్ని క్లిష్టసమాసములనైన పరివర్తింపక విడిచినాఁడు. ఇదియే శబ్దానుసరణమనియు శ్రీనాథునికి మూలముపైనున్న యాదరముచే వానిని యథాప్రకారముగానే యుంచివేసెననియు పెద్దల యభిమతము. అట్లయిన తెనుఁగు ప్రత్యయములఁ జేర్చుచు నున్నదున్నట్లుంచిన మఱెంత గుణమగునా? "వ్యర్థబాహుద్వయం" అనుటకు "వ్యర్థాష్టాదశబాహూనాం" అని నంతనే యీ యసరమైన పొడిగింపు దోషమనిగదా మనలాక్షణికుల శాసనము. అట్టితఱి "వెళ్లుట" అనుటకు "నదులు" గమికర్మీకృత" అను పొడిగింపు దోషముకాదా? ఇట్టి మక్కికి మక్కిలు ప్రాంథిక మార్దవమును పాడుచేయును. ఇంక.

(5) అనౌచిత్య పరిహారము

అనఁగా మూలమున కథాభాగములోఁ గాని, రసపోషణమందు గాని యసభ్యములున్న వానిని సంస్కరించుట. కథాభాగమును దూరముచేయు వెల్లివర్ణనలు తప్పు. రసపోషణకై యసందర్భపు పోకడలు పోవుట మంచిదికాదు. కథాభాగమున నీతఁ డచ్చటచ్చట చిన్నమార్పులు చేసినను రసపరవశత్వము మోటుమాటల పలికించినది. ఇందుల కీతని శృంగారమును పరిశీలించినచో నసహ్యముగానుండును. అసలు శృంగారనైషధమహాప్రాసాదమును స్తనశిలలతోను, నూగుకంబములతోను రమ్యముగా నిర్మించినప్పుడు, పైపదముల విషయమంత చర్చనీయము కాదుగాని యుచ్చరించుటకైన వీలులేని గుహ్యాంగవర్ణనము చేయుట రసాభాసముగాని మఱొండు కాదు. ఇచ్చట మూలము నెంతమాత్రము నీతఁడు సంస్కరింపనే లేదు. చూడుఁడు.

"ఏదేనొక్క మనోహరాంగకముచే। నీయిందుబింబాస్యహేలాదర్పంబునఁ బిప్పలచ్ఛదము గెల్వంగాఁ దలంచెం జుమీ"
ఆ. ౩-౧౯౭

మఱియు కలియనుచరులచే శ్రీహర్షుఁడు నుడువరాని దుర్భాషలాడించినాఁడు. దానిలోఁ గొంతభాగము విడిచినను "సర్వకాల మైథునము మంచిది" పరదారసంగమము తప్పక చేయవలెను. అనునవిగూడఁ జెప్పించినాఁడు. చూడుడు—

"బుద్ధియైనయట్లు । భోగింప నేర్పుట
సారమైనబోధి సత్వమతము" ఆ ౭_౯౫

"సౌఖ్యదములైన పరదార సంగమాది
పనులనే చేయుఁ డోపిన భంగిజనులు" ౭_౭౪

ఇట్టిది యనుచితమే యందురో? యుచితమే యందురో తలంచుడు. ఇవి యిట్టుండనిండు....

"యజమాన ప్రమదావికస్వరభగన్యస్తాశ్వ దీర్ఘస్మర
ధ్వజదండంబు......................"

ఈ వర్ణన వినినంతనే గుండెలు పగులుచున్నవి. ఇంత మొండికసితో వ్రాసిన మహాత్ము లిప్పటి కెవ్వరును లేరు. ఇట్టి మూలకొంపని లోటుల నీతఁడు సవరించి కావ్యత్వమును నిలఁబెట్టుకొనవలసినది. అహా! ఇట్టి దుర్బోధలు చేయుటకా కావ్యము?

"కావ్యం యశసేర్థకృతే వ్యవహారవిదేశివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే"

అని మహాత్ములెందఱో ఘోషించినారు. పైధర్మములలో వేనిని సాధింప నిట్టిబూతుల బుంగలను జేర్చియున్నాఁడో గదా? ఇట్టి వానినిట్టి యీ ప్రతిజ్ఞ యెంతవఱకుఁ జెల్లించుకొనెనో సహృదయుల కెరిక......

(6) రసపోషణము

ఈ విషయమునఁ గూడ నీతనిదృష్టి పరిపక్వమంద లేదని కొన్ని చిన్నఘట్టములవలనఁ దెలియును. ముందు దమయంతిని సృజించుటలో సిగ్గులజ్జలు లేని దానివలె పలికించి రసదృష్టి తగ్గించుకొన్నాఁడు. హంసచే నిరువదిపద్యములలో నలుని గుణగణముల వర్ణింపించి యాతనికి నీపై మిక్కుటమగు మక్కువగలదని చెప్పించి వెంటనే నలుని నేను పెండ్లాడెదనని దమయంతిచేఁ జెప్పించినాఁడు. ముఖపరిచయమైన లేని మహారాజును ఈడువచ్చిన మహారాజకుమారిక వరించుట యనఁగానే మాటలలో నట్లు తేలిపోవచ్చునా? అప్పుడెంత సిగ్గుచూపవలెను!! ఎట్టి మూగినోముపట్టవలెను!! శ్రీనాథుని దమయంతి యిట్టేమియు నెఱుఁగదు. అట్టిపనులకు మధ్యవర్తులు సఖురాండ్రుండవలెను. నాయికమాత్రము హావభావములను జూపుట తప్ప మాటాడిన రసభంగమే. ఈసందర్భమున కాళిదాసుని పార్వతి, పెండ్లిమాటలు జరుగుచున్నప్పుడు ప్రముగ్ధభావములో నున్నది... "లీలాకమలపత్రాణి గణయామాస పార్వతీ" అని పెడచెవితో వినుచు విననిదానివలె నటించినది. శకుంతలకూడ ముందు శృంగారలజ్జను సాధ్వసమునుబొంది దుష్యంతునితో బంధుత్వము సమీపించుచున్నకొలఁదిని దొంగకోపముతో "యువామపేతంకిమపిహృదయే కృత్వామంత్రయేథేన యువయోర్వచనం శ్రోష్యామి" అని యన్ని పెడమొగముతో సఖురాండ్రను మందలించినది. ఆ వెనుక దమయంతివలె నహామస్మి యనక "కాత్వం విసర్జితేవ్యస్యరోధ్వ్యస్యవా" అని గౌతమితో చెప్పెదను చూడుమని గదిమినది. రసదృష్టి యననిట్టిది గదా!! శ్రీనాథుని దృష్టి పైసందర్భమున హంసదూతకృత్యనిర్వాహణమునందే మగ్నమయి తద్వారా నలవర్ణనమునకే తావిచ్చినదిగాని దమయంతివైపుకు తిరగలేదు. మరలహంస, సందేహనివారణార్థము తప్పక పెండ్లాడెదవుకాదా? అని యడుగఁగా ఆ ౨_౬_౭౦. పద్యములలోఁ బ్రమాణముకూడఁ జేసినది. ఈ ఘట్టమంతయుఁజూడ "రాకరాక వచ్చిన యీ సంబంధం ఎక్కడ దాటిపోతుందోరా బాబూ" అని దమయంతి తొందరపడినట్లు కనుపించుచున్నది.

ఇంకను విరసముగా కల్పించిన కొన్ని విషయము లందమును జెఱచినవి. మచ్చునకు రెండుమూడుఁడు. నలుని కేళీవనమందలి సరస్సులో మూలమునలేని "తిమితిమింగిలఘులీకులీర మత్స్యకచ్ఛప మకరనికర" ములను క్రొత్తగాఁ దెచ్చిపెట్టినాఁడు. ఇంక నా చెఱువెంత విహారయోగ్యమో? గమనింపుడు. సముద్రములో నిలువలేక తిమితిమింగిలములుగూడ నీతని చెఱువులోనికి వచ్చినవికాఁబోలు. ఇది స్వభావముగా లేదు.

మఱియు హంస నలుని సమీపించి యాతనితో మాటాడుటకు ముందుమూలమున

"భవితానవిచార చారుచేత్తదపి శ్రవ్యమిదం మదీరితం
ఖగవాగియమిత్యతోపికిం నముదంధాస్యతికీరగీరివ" ౨–౧౫

అని చెప్పినది. దీనివలన నా చెప్పెడునది నీకు హితమేయనియు నేను పక్షినైనను మనుష్యవాక్కుతో మాటాడగలననియు, నీకు హితవు చెప్పుచుంటిని గాన నది ముదము నిచ్చుననియు, కావున తోసివేయక వినవలెననియు, ధ్వని. ఇయ్యది శ్రీనాథుఁడు విడిచినాఁడు. దీనివలన స్వాభావికము చెడినది. పక్షి మనుష్యభాషణములు మాటలాడుచుండ నలునకేమియును శంకయే కలుగలేదు.

మఱియు నస్థానవృత్తకల్పనముగూడ శ్రీనాథుఁడు ప్రయోజించినాఁడు. ఆ ౨_౪౩ పద్యము. ఆ ౫_౯ పద్యము. ఇందు మొదటిది పురవర్ణనాసందర్భమున మహాస్రగ్ధర నుపయోగించినాఁడు. రెండవదానిని దమయంతి స్వయంవరస్థలమునకుఁ బోవునపుడు సఖులుకూడ పోవుచు చామరములచే విసరు సందర్భమును మహాస్రగ్ధరగా జెప్పినాఁడు. ఇచ్చట నిట్టియోజస్సుగలవి ప్రయోగించుట కూడదు. కవిత్రయము వారిట్టి వృత్తముల వీరరసఘట్టములందు గాని యితరమగు చోటులవాడరు. ఈ గమనిక శ్రీనాథునిలో లేదు.

ఇఁక దుష్పదస్థసమాసములుగూడ లేకపలేము. వేదము చదువుకొనెడి బ్రాహ్మణుల వర్ణించుచు బారెడి సమాసము పెట్టినాఁడు. విరహతాపముచే బాధపడు నలునిచేగూడ "కాలాంతఃపురకామినీకుచతటీ" అని ప్రారంభించి డబడబలాడు పదములతో సమాసములు గుప్పినాఁడు. ఆయవస్థలో నలుడు మహాయోధునివలె నటించుచున్నట్లుండును. బాధాజనకవస్తువిశేషమున కత్యంతకఠోరపదసంఘటన మనవసరమేగాని సమాసత్వమిచ్చుట రసభంగమును గలిగించినది.

సమాసముల పెంపితఁడు కవిత్రయమువారివల్లనుండి గ్రహించెను. కాని వ్యర్థపదములు కుప్పతిప్పలు.

కారు నాలీకమృణాలనాల లతికౌనవ్యప్రణాలీమిల
తలుపుతీసి లాపకథాసుధానురసలీలాలోల చేతస్కులై''

చేశ్వాడు మృణాల' మన నేమియర్థమో "మృణాలనాలలతిక"
పైకి ంతేయర్థము. ఇట్టివింకను జాలకలవు....

రెమొత్తముపై తాను పట్టిన ప్రతిజ్ఞలన్నియు పూర్తిగా నెఱవేరిన వనియు, లేదనియుఁగూడఁ జెప్పుటకు తావున్నను ప్రబంధములోని చెడుగు, దుర్నీతి, యసభ్యములు మొదలగు వానిని గప్పి ప్రతిజ్ఞాభంగము కాలేదని సమర్థించినవారికి నమోవాకములు. దీనికన్న పాఠకులకు మంచి దెలిపి చెడ్డనుగూడ చూపి "ప్రమాదోధీమతామపి" అన్న మాట నడ్డువేసికొని శ్రీనాథుని గౌరవము దక్కించుట మంచిది. మంచి సెబ్బరల నావిష్కరించుట విమర్శకులవంతైనను జాలమంది "వ్రతానా ముత్తమంవ్రతం" అని వ్రాయుటయందు బద్ధకంకణులై యున్నారు. ప్రకృతమున శ్రీనాథుని తప్పుదారులనే పైకిదీసి చెప్పినను నాతఁడు మూలముకన్న తీర్చి దిద్దిన హారంగు మెఱుంగులు చాల కలవనియు వానిని ప్రత్యేకముగాఁ జూపిన విస్తరమగుననియుఁ జెప్పుచు నాతని కవిత్వసంపదను జూపు రెండు పద్యములనుదహరించి విరమించుచున్నాను...

> "బాలకుఁ జెక్కుటద్దములపజ్జలఁ గోమలమందహాసరే
> ఖాలవమంకురింపదు వికాసముచాలదు నెమ్మనంబునన్
> వాలికమించు కన్గొనలవాకిట నల్లన సంచరింపనుం
> జాలక చాలగుంటువడెఁ జారునిరీక్షణఖంజరీటముల్''

> "ఊర్మిపంక్తుల నుయ్యాలలూఁగి యాడు
> తివుట తియ్యనితమ్మి పూదేనెగ్రోలు
> ప్రమదముననాచు తీగె జొంపములదూఱు
> నరుగు కేళీకులాయ్యశుద్ధాంతములకు''

తపస్విలోకం

మల్లాది రామకృష్ణశాస్త్రిగారు

తీరా బయలుదేర బోతున్నాము.

నాటకం చూద్దామనే అపేక్షకన్న...నలుగురు స్నేహితులమూ కలిసి సరదాగా కౌముదీవిహారం చేసి...తొలిజాముకో ఇంటికి జేరుకునే ఆచారక్రమానికి వన్నెతెచ్చేదే, ఆ జలసా:

ఫోర్డు నిండిపోయింది...'సెల్ఫు' నియోగాన, కొంతసేపు స్పందించి...విసుగుతో మౌనం దాల్చింది మోటారు. మోరిస్ దగ్గర నేను ఒక్కడనే...నిలుచుని...నిరీక్షిస్తూన్నాను: మారాజాబాబు ఇంకా కదిలిరాలేదు.

—జమీాందారుడైనా... వాళ్లపూర్వులు వెంకటాద్రినాయడి కాలాన వీరరావుతులైనా...బాబు, మా మిత్రమండలిచేత, 'ధొరవారు' మర్యాద ఎన్నడూ ఆశించడు: పరిహాసానికి కాదు కాని, ఓమాదిరి, ఆధునిక ఛోటా ఆనందగజపతి...ఆకారవైభవాన కాకపోయినా...అనుభవ రాసిక్యంలో...

అవరోహణంలో అడుగుకు రెండు మూడు మెట్లు దిమ్మేస్తూ...అమాయికపు పసిపిల్లవాడి బులబాటంతో, ఒక్కడ...మోఉఫ్పాంతాన ఊడిపడి, లై సారిస్తూ...

'రెడీ' అన్నాడు నవ్వుముఖంతో బాబు: అప్రయత్నంగా ఆవహించిన ధూర్త వినయంతో, వినమ్రుడనై...కారు తలుపుతీసి...

'దేవా!...ఇటు...ఇటు' అన్నాను: ఆ ఉద్దండుడు, లోనికి విజయంచేసి...మెడ ఓరగా బిగదీసి...లేని గరిమీసం మెలివేస్తూ...వీధినాటకంలోని వీర పురుషావతారంలాగా...

'హే మత్రిసత్తమా! మనము రథాధిరోహణముం జేసితిమి కదా...మంచిది...మన రాజ్యంబున ఎల్లవారునూ సుఖులే...వర్షంబులు...అమ్మోస్మయ్......'

—సీటు వెనుకనుంచి నెమ్మదిగా చెయి పోనిచ్చి కంఠజాహంగా అన్చిన సిగరెట్...చురుకు...పనిచేసింది...గమనించి...అందరూ విరగబడి...

...ఆనవ్వు సందడిలోనే...టెలిగ్రాం వచ్చింది...చదివిన క్షణంలోనూ కెలిడోస్కోప్‌లోలాగా...వన్నెలు తిరిగి పోయినవి...నవ్వు వచ్చింది...కాగితం చేయి క్రిందకు దింపి...సదస్యులందరినీ చూస్తూ...ఎవరితోనూ కాకుండా...

'బలే' అన్నాను. బాబు, కారులోనుంచి దిగి నాచేతిలోనుంచి...దాన్ని కముచుకుని...ఒక్క పార లో

చదివి...వికసించిన ముఖంతో...వెనుకకు విరుగుతూ...బిగ్గరగా...

'బల్ బలే...' అని కాగితం జేబులో పెట్టుకున్నాడు...అందరూ నమ్మల్ని కమ్ముకుని...అన్ని గొంతులతో...ఏకైక శ్రుతిలో...

'ఏమిటి ? ' అని గలభాగా అడిగారు.

'ఏమీ లేదు'...ఇదీ బాబు నిశ్చలమైన జవాబు.

'చెప్పవూ...పోనీ...నీవైనా...'

'వీల్లేదు...' ఇది ఇద్దరమూ చూపులతో సంప్రదించుకొన్న తరువాత...

'దాచుకోండి...ఇంతకూ విశేషము ఏమీ లేదు కద...ప్రమాదం...'

'చెప్పలేం...ఉండవచ్చునేమో...' ఈకొంటెతనంలో మానసికంగా నాకూ భాగము ఉన్నది.

'కారణం...'

'కార్య...కారణాలకి సంబంధం సంగతి...రేపెప్పుడైనా అన్నంభట్టు...కలలోకి వచ్చినప్పుడు...నిలవేసి కనుక్కోండి...'

'మరి...ప్రయాణం ఉందా లేదా ?'

'ఓ...కాని, నాటకం మాత్రం...మానేయాలి...' 'ఏం అంతే కాదూ' అనే ప్రశ్న—చూపుకు, 'అవును...మాని తీరవలిసిందే...ఇంతకన్నానా' అని...నా 'వాగ్లెస్.'

'అయితే...మేమెవరం రాము'

'మన ఇష్టమేః...చఫో...తౌర్ సే...దేర్ హోతీ...'

—ఏలూరులో బయలుదేరడమే కాని...ఆవేసగి వెన్నెలలో, బెజవాడ రావడానికి...ఎంతసేపు కావాలి?

౨

—స్నేహితుడి ఆతిధ్యాన్ని స్వీకరించడం...మర్యాదకోసం కాకపోతే...భోజనం...మాకు నైమిత్తికాలలోది కాదూ...బాబు సూట్ విడిచేశాడు...ఇద్దరం...గబగబ మేడదిగి వచ్చేశాం, మిగతావాళ్లతో...'ఇప్పుడే...వెంటనే తిరిగి వస్తాం...వచ్చేదాడకూ కదలవద్దు'...అని గట్టిగా చెప్పి...

మళ్లా అక్కడకు చేరుకునేటప్పటికి...వది హారన్ వేసి...అందరినీ కిందికి రప్పించి...ఎక చెప్పకుండానే...తరలించాము...

అసుగు పెట్టామో లేదో...ప్లాట్ఫారం మీద...మెయిల్ పరుగెత్తింది, ధన్ధనా...ఆగడానికి...

రెండు కంపార్ట్మెంటుల అవతల సెకండ్క్లాస్ కిటికీలోనుంచి తొంగి చూస్తూంది...అప్పుడే...ముత్యం...

నన్ను చూసి...నవ్వు మొగంతో చేయి విసిరింది...అందరమూ సమీపిస్తూండగా...

'హలో' అంది...నేను, నవ్వుతూ...

'నేర్చుకు పోయినావులే...పిల్లో...దిగు, క్రిందికి..' అన్నాను.

'ఉహుఁ మీరు లోపలికి రండి...'

'మర్యాద యేనా...పెద్దలందరూ...నిన్ను చూడటానికివచ్చి...ఇలా నిలుచుని...ఉండగా...'

'వారు కూడాను...'

'రారు...దేవిగారు...దిగి రాకూడదేం...?'

నావంక వేయి శరాలపెట్టు చురచుర చూసి...ఇక తప్పదనుకుని...తలుపు తీసుకుని...వచ్చింది.

'అందిందా...టెలిగ్రాం ?'

'ఆఁ'

'ఏలూరులో చూశాను...మీకోసం...ఊళ్ళో ఉడరేమో అనుకున్నాను...'

'నిజమేలే...నీవు ఏలూరులో ఉన్నప్పుడు...నే నిక్క ఉన్నాను...'

'మరీ చోద్యం—మీది...'

'కానలిసి ఉంటే మనవాళ్లను అడుగు...ఆఁ...మరి పోయినాను...ఈమె...మిస్...లేక శ్రీమతి అని న్నారా ?...ముక్తామణి...ఫిలిముల్లోంచి దిగి...ఇక వకుండా...యకాయకిని కలకత్తానుంచి వచ్చేస్తూంది.

వీరందరూ...ఫలానా...ఫలానా......భాయీలో పృథక్ పృథక్గా కరగ్రహణం చేయండోయ్...కః

కారు ఫీ సాహెబ్...ఏడీ...ఇంతకు ముందు తలుపుతీసిన్డాలే...'

చేశాడు. ఏడీ' అనుకుంటూ...నిలుచున్న చోటునుంచి పైకి విసి అందరూ కలయదిరిగి చూశారు...

రెండు ఆ..ఎవరు' అని అడిగింది ముత్యం.

'ఎక..రాజాబాబు...ఎరుగవ్వూ?'

యికంగ్సను...వారుకూడా వచ్చారా?'

'ఇను...ఎలా వెళ్లాడో...వస్తాడు...'

'.ఇంకా...టైము...ఎంతఉంది?'

'ఏం?'

'కాఫీ కావాలి...' [టీ పుచ్చుకో...'

'కలకత్తా వెళ్లినతరువాత కూడా...కాఫీ...ఉహుఁ

'సరే...'

'కూలీని పిలవనా?'

'ఏం?'

'లగేజ'

'నేను...ఇక్కడ దిగను...ఇంటి దగ్గిర...అమ్మానా య్యా కనిపెట్టుకుని...ఉంటారు...'

నేను...ఆపేనంటే...ఏమంటారు?'

'ఏమైనా...సరే...ఉండను...'

'ముమ్మాటికీ...'

'ఉహుఁ...'

'ని...యిష్టం...'

నెనుక నుంచి...అందుకుని, అమె వారించే ప్రయ త్నానికి పూనుకునే వ్యవధిలేకుండా...ఓమోపెడుదం డలు...మెళ్లో వేశాను...మాలలు అందిచ్చిన మాడ్జై) నమను చూసి తెల్లబోయి ఉలికిపడ్డ మిత్రబృందం అర్ధ చంద్రాకృతిగా బారులీరి...చప్పట్లు...హోరెత్తించిం ది...ముత్యం దిగ్భ్రమతో...అలా..ఉండిపోయింది... కదలకుండా...

అందరగా చేయిపట్టుకుని...ఆదుర్దాతో...'ఇక్క వద్దు అరుగో...జనం వచ్చేస్తున్నారు...మూగుతా రు...ఆర్...ఆర్...లోకి వెళదాము...' అని అంగీ కారానికి నిలువకుండానే బలవంతాన నడిపించుకుపోయి నాను...స్నేహితులందరూ, ఇంకొకడిని చొరనీయకుండా కమ్ముకుని వచ్చారు...వెయిటరును పంపి...సామాగ్రి దింపి పోర్టర్లు వెయిటింగ్ రూమ్‌లో జేర్చే ఏర్పాటుచేశా ను, ముత్యానికి తెలియకుండా...

టీ కప్పు...నోటికి అందించుకో బోతూంది...రైలు కదిలింది...ఇక...ఆపిల్ల పెంచిన రగడ...వర్ణనాతీతం... ఖండిత నాయిక...ఫిల్మ్ పోజులు...మాకు పట్టరాని నవ్వూ...

బయటికి...దోవ తీయబోయింది...నేను అడ్డంవెళ్లి, 'ఎక్కడికి' అన్నాను లాలనతోనే

'నాయిష్టం'

'నేనూ...రానా...'

'సంతోషించారు తెలివికి...ఘనకార్యం చేశాం గదా మన మేనని...పొంగు: నేను...నడిచి అయినా వెళ్లిపో తాను... తెనాలి...'

'మరీ, మజా! నేనూ తయార్...వెన్నెల్లో చేతులు కలుపుకుని...'నీ మీద గీతాలు...నే పాడుకొనుచు...' ఊఁ...బయలు దేరు...'

'మీరు...నాతో...మాట్లాడవద్దు'

తల ఊగించాను..

'బెడ్డింగ్ అవీ...ఏవీ?'

'అదిగో అక్కడ' అని మాటాడకుండానే నిర్దేశిం చాను. ఆమె, వచ్చిన నవ్వును పొరలి పోనీయక...అం తలో...కోపంలోకి మార్చుకుని...

'నేనూ...అక్కడే ఉంటాను' అంటూ, ముందుకు పో, బోయింది. [అడ్డంవేసి...

రవివర్మ విశ్వామిత్రుడిలాగా...చెయి దర్వాజాకు

'వద్దు...ఇప్పుడు ఈ సంగతి తెలిస్తే...ఇంతరాత్రి వేళా...ఇక్కడ ఊరంతా విరగబడి పోతుంది...నిన్ను చూడటానికని...'

'ఫరవాలేదు'

'అయితే...పిలుచుకు వస్తాను...'


—ముత్యం, ఇక పెంకెతనం చేయలేదు...తలవంచు కుని మా వెంట వచ్చేసింది...

ప్రబుద్ధాంధ్రసంపాదకులకు

అయ్యా!

మీరు మ. రా. రా. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారిని తగురీతిని సన్మానించుటకై తగిన ఏర్పాట్లు చేయ హెచ్చరించుచున్నందుకు ఎంతేయు సంతసిల్లుచున్నాను. మీరు చేసిన సూచనలు చాల బాగున్నవి. ఈ విషయమున ప్రతియాంధ్రుడును మీకు శక్తికొలది తోడ్పడవలసినదే.

మ. రా. రా. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి గుణాగణమును వర్ణింపబూనుకొనుట నా బోటి అసమర్థునికి తగనిపని. ఇక వారి చారిత్రికగ్రంథములను గూర్చి తెలియనివారు ఆంధ్రులలో అరుగు. ఇక నేను చెప్పనుద్దేశించిన విషయమొక్కటే.



ఆంధ్రవీరులయెడల, ఆంధ్రపండితుల యెడల ఆంధ్రులకున్న యభిమానమును, గర్వమును అధికము: కాని యది గూఢము: అవ్యక్తము. మనకు ఆంధ్రాగ్యగణ్యుల యెడల నున్న గౌరవాదులను ప్రాపంచిక పద్ధతుల ననుసరించి మనము వ్యక్తీకృతము చేసిన గాని మన సద్భావములకు విలువయుండదు. అవ్యక్తమగు సద్భావముగూడ అనుక్తమగు సంగీతము వంటిదే. పద్యరూపమున వికసించినగాని కవిసార్వభౌముని అనిర్వచనీయ మనదగు అనుభవ విశేషముకూడ నిరర్థకముకదా! ఈ విషయమును ఆంధ్రసోదరులు గమనించినట్లు తోచదు. బంగాళీలు, మరాఠీలు, అరవలు మొదలగువారు తమ తమ పండితాగ్రేసరులను సన్మానించుచుండి నట్లే మనమును మన యాంగ్రప్రముఖులను సన్మానింపవలసిన బాధ్యత మనపై నున్నది. అట్టిబాధ్యతను నెఱవేర్చువఱకు మనము కృతకృత్యులము కానేరము.

మనుజునికి ఆత్మగౌరవవిశ్వాసముల వలెనే ఒక రాష్ట్రమునకు రాష్ట్రీయవ్యక్తిత్వ విశిష్టతయు గలదు. ఆత్మగౌరవము నందును ఆత్మవిశ్వాసమునందును అనుత్సాహపరుడయినవాడు అగౌరవనీయుడగు నట్లే వ్యక్తిత్వపువిశిష్టతను నిలుపుకొనలేని రాష్ట్రమును ఉత్తమస్థాయందుండ నేరదు. పాశ్చాత్యదేశీయులు తమ పురాతనవీరులను పూజించుటయే గాక ఆధునికవీరులను పురాతనవీరుల ప్రతిఫలములుగ పరిగణింతురు. గాననే, వారలకు ఆత్మగౌరముస కన్నను దేశగౌరవము మెండు. పురాతనవీరుల స్మరణకన్న ఆధునిక వీరులకు కార్యనిర్వహణమున కూలములు గలిగించుటయందే శ్రద్ధ యధికము. అట్టి తరి, వారు కార్యసాఫల్యము చెందుటలో వింత యేమున్నది?

దేశచరిత్ర చాలమట్టుకు దేశవీరుల చర్యల ఛాయాచిత్రముల సంపుటమే. చరిత్రకారుడు ఆ చిత్రసంపుటపు సంపాదకుడు. దేశీయులయొక్క మనోవికాసమును బట్టియు, మనోభావములను బట్టియు సంపుటమునందలి చిత్రముల క్రమమును, శైలియును, ప్రాధాన్యమును మారుచుండును. దాని బాధ్యత చిత్రకారునిదే. "ఘనుడైన ఫ్రెడరిక్," "వీరపూజ" ఇత్యాదిగ్రంథములను వ్రాసిన కార్లయిల్ చారిత్రకుని ఘనత పరిగణించి గౌరవించిన అతని సమకాలీనుల దృఢాభిప్రాయములే బ్రిటీషుసామ్రాజ్యమునకును, సామ్రాజ్యహితకును పునాదిరాళ్లయినవి.

స్వాతంత్ర్యేచ్ఛప్రబలినయాంధ్రదేశమునందు ఆంధ్రచరిత్రయందలి స్వాతంత్ర్యయుగభాగమును వర్ణించిచెప్పిన మహామహులు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు. అట్టివారి కొసరంచు గౌరవము మన స్వాతంత్ర్యేచ్ఛను, మనచారిత్ర కౌశలమును, మనగుణజ్ఞతనే వెల్లడించును. మన జాతివ్యక్తిత్వమును వ్యక్తపఱచుట కిట్టియవకాశము లింకను అనేకము లుండక పోవుట శోచనీయము. గాన అట్టి యవకాశమున్నప్పుడు ప్రతియాంధ్రుడును శక్త్యనుసారము ఫలసిద్ధికి కృషిచేయుట, ధర్మము.

ఇట్లు

డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్లు

విరాళములు

చంవత్సరచందాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను నిర్వహించడం చాలా కష్టంగా వుంది. ఈ సంగతి గమనించి, ఆంధ్రజాతీయ వికాసంకోసం ఉత్కంఠులై వున్న ఔదార్యవంతులు ఉత్సాహపరిమితాలైన విరాళాలు దయచేస్తూ మాకు చాలా ఆసరా అవుతున్నారు. అలాంటివారింకా యెందరో వున్నారు. వారి సాయాని కెదురు చూస్తున్నాము.

ఈ నెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు:—

౧.	ఇజ్జతాసార్. శ్రీరాజా కందుకూరి బాలసూర్య ప్రసాదరావుపంతులు బహద్దరు, దేవిడీ జమీందారువారు, విశాఖపట్నం	౧౦-౦-౦
౨.	సర్. ఎస్. రాధాకృష్ణయ్యపంతులుగారు, ఆంధ్రయునివర్సిటీ వైస్ ఛాన్సెల్లరు, విశాఖపట్నం	౫-౦-౦
౩.	తూములూరి శివరామయ్యపంతులుగారు హైకోర్టు వకీలు, నెల్లూరు.	౫-౦-౦
౪.	డాక్టరు, పోచిరాజు వైకుంఠంపంతులుగారు పర్లాకిమిడి.	౫-౦-౦
౫.	లింగం వీరభద్రయ్య చౌదరిగారు, ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు, బరంపురం.	౫-౦-౦
౬.	పి. ముద్దు కృష్ణయ్యనాయుడుగారు, డిస్ట్రిక్టుమున్సిఫ్, ఎలమంచిలి.	౪-౦-౦

వ్యాఖ్యానములు

వీరేశలింగం పంతులుగారి భౌతికస్వరూపం

నవంబరు ౨౮ వ తేదీని రాజమహేంద్రవరంలో, ఇన్నిస్‌పేటలో, హితకారిణీ హైస్కూలుకు అభిముఖంగా వీరేశలింగంపంతులుగారి శిలావిగ్రహం గొప్ప వుత్సవంతో నెలకొల్పబడ్డది.

ఆంధ్రులు, ఇటీవల చూపిన ప్రయోజకత్వాలలో యిది వొకటి. మొదటిది కూడానూ.

తెనుగుదేశంలో మహాపురుషులకు శిలావిగ్రహాలు నెలకొల్పడానికి ఇదే మొదలు. ఇది ఆంగ్రజీవితంలో నవీనతను అంకితం చేసిన వీరేశలింగంపంతులుగారికే సంబంధించడం చాలా బాగుంది.

ఈ శిలావిగ్రహప్రతిష్ఠవల్ల పంతులుగారి కీర్తికి కొత్తగా కలిగే ఫల్యతం యేమీ లేదు; కాని యిది, మనం, పెద్దలయెడల విధేయుల మనీ, భక్తుల మనీ, సేవకుల మనీ, కృతజ్ఞుల మనీ, వారి అడుగుజాడలలో నడిచే కార్యశూరుల మనీ మనకే ప్రతిష్ఠ కలిగిస్తుంది.

పంతులుగారి ప్రతిష్ఠ ఆంధ్రదేశంలో జిల్లాజిల్లానూ, తాలూకాతాలూకానూ, నగరనగరానికీ, గ్రామగ్రామానికీ, ఇంటింటికీ వ్యాపించి ప్రతీవ్యక్తి హృదయంలోనూ—ముఖ్యంగా వాఙ్మయనిర్మాతల హృదయాలలోనూ, వితంతువుల హృదయాలలోనూ, విజ్ఞానసాహసుల హృదయాలలోనూ వుత్సాహశక్తినీ, ఆనందతరంగాలనూ, ధర్మపరిజ్ఞానాన్నీ రేకెత్తిస్తూ, విజృంభింపచేస్తూ, సంచితం చేస్తూ దేశాన్నంతనూ తేజస్వంతంగా దిద్దుతోంది. ఆంధ్రజీవనానికి వుత్తేజనం కలిగించే పంతులుగారి ఆయశస్సుకు ఈ శిలావిగ్రహం నేడు ఆలవాలంగా అమరింది.

ఇటీవల కనుమరగినా యీవిధంగా మళ్ళీ సాక్షాత్కరించిన పంతులుగారి యీభౌతికరూపం, ఆంధ్రదేశానికి తలకాయమాన మైన రాజమహేంద్రవరంలో, వర్ధమానచంద్రు లైన అనేకయువకులను ఆకర్షించి, శక్తిత్రయసంపన్ను లైన కార్యశూరులుగా దిద్ది, దేశంలో మళ్ళీ జటిల మైన కార్యక్రమాన్ని ప్రారంభింపచేస్తుం దని ఆశిస్తున్నాము.

ఈ శిలావిగ్రహప్రతిష్ఠకు అవకాశం కలిగించిన వుదారులనూ, నడుముకట్టి దీక్షవూని ఈ కార్యాన్ని నిర్వహించిన శ్రీ పెద్దాడ సుందరశివరావుపంతులుగారినీ మేము ప్రశంసిస్తున్నాము.

భాషికరాష్ట్రపద్ధతి జాతీయతకు భంగకరమా?

భారతదేశాన్ని భాషికరాష్ట్రాలుగా విడమరిస్తే భారతజాతీయత భంగపడిపోతుం దంటున్నారు మదరాసు గవర్నరు ఎర్స్కిన్‌ప్రభువుగారు.

ఇది మన ఆంధ్రరాష్ట్రవాంఛకి సూటి అయిన జవాబు కాకపోయినా గవర్నరుగారి హృదయంలో ఆంధ్రరాష్ట్రసమస్య జాగరితం అవుతూనే వుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

భాష్యతో గల ఒక రాష్ట్రపు గవర్నరు ప్రజల వాంఛలను గురించి యింత తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడిపరచడం చాలా మంచిపని.

అయితే: ప్రభువుగారు, భారతదేశానికి భాషికరాష్ట్రపద్ధతి మంచిది కాదనడానికి ఐరోపాఖండంయొక్క పరిస్థితులు నిదర్శనంగా పెట్టుకున్నారు.

కాని యిది సమన్వయపద్ధతి కాదు.

ఏమంటే! భారతదేశం యిప్పుడొక కేంద్రప్రభుత్వంకిందే వుంది. మనం భాషికరాష్ట్రాలు కూడా కేంద్రప్రభుత్వం కిందే వుండాలంటున్నాము.

ఇంతే కాదు. మనం, భాషికరాష్ట్రాలు, కేంద్రప్రభుత్వం ఇప్పటికంటే చాలా చక్కగానూ, సులువుగానూ జరగడానికే కోరుతున్నాం గాని అది స్తంభించిపోడానికి కాదు.

కేంద్రప్రభుత్వానికి భంగం కలగనంతసేపూ భారతజాతీయతకు భంగం యెంతమాత్రమూ కలగదు.

ఐరోపాఖండంలోని దేశాలు ఇప్పుడొక కేంద్రప్రభుత్వం కింద లేవు. ఒక ప్రభుత్వం కింద వుండడానికన్నీ కోరుకోవడం లేదు.

అదిగాక. భారతదేశం యిదివరకే రాష్ట్రాలుగా విభజించబడి వుంది. కాగా, రాష్ట్రీయప్రభుత్వానికీ కేంద్రప్రభుత్వానికీ సమానంగా లోబడి వుండడం మనకు కొత్త కాదు. రాష్ట్రవిభాగం యేలాగా తప్పనప్పుడది భాషాప్రయుక్తంగా వుండడంలోనే సబబుంది.

అయితే: “భాషికరాష్ట్రాలను నిర్మించే యెడల ఆయారాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషల్లో ఆయారాష్ట్రాల పరిపాలనం జరగాలంటారు. రాష్ట్రీయపరిపాలనం యిన్ని భాషలలో జరిగేయెడల భారతదేశానికి ఏకత్వం యెలా సిద్ధిస్తుందీ!”

ఇదీ ప్రభువుగారి ప్రశ్న.

కాని యిక్కడ వొక ధర్మసూత్రాన్ని గమనించాలి.

అదేమిటంటే? రాష్ట్రీయప్రభుత్వం ప్రజల సౌకర్యాలకోసం. కేంద్రప్రభుత్వం, ప్రభుత్వం మంచిస్థితిలో వుండడానికి.

అంటే యేమిటంటే? రాష్ట్రీయవిషయాలే ప్రజల దైనికజీవితానికి సంబంధించి వుంటాయి. కేంద్రప్రభుత్వవిషయాలు అడపాతడపా తగిలేవిగా వుంటాయి. అంచేత రాష్ట్రప్రభుత్వాలు రాష్ట్రీయ భాషల్లోనే నిర్వహించబడాలి.

ప్రభువుభాషా, పాలితుడిభాషా వొకటి కానప్పుడు ప్రభువుకి పాలితుడి భాషలో వ్యవహరించడం కష్ట మయితే, ప్రజలకు ప్రభువు భాషలో వ్యవహరించుకోవడం కష్టం కాదూ?

పైగా, అసంఖ్యాకు లైన ప్రజలు ప్రభుత్వభాషను నేర్చుకోవడం కంటే, ప్రభుత్వానికి చెందిన కొద్దిపాటి ప్రముఖులు ప్రజల భాషను నేర్చుకోడం ధర్మం కాదూ?

ఇంతకీ: ఈదేశభాషల ప్రసక్తి రాష్ట్రీయప్రభుత్వాలలో మాత్రమే. కేంద్రప్రభుత్వంలో వుండవలసింది ప్రభుభాషే. అక్కడ యెవరికీ యేమీ ఆక్షేపణ లేదు.

ఇది యీగా వుండగా: ప్రజలకు రాజకీయసిద్ధాంతాలు అనుభవంలోకి రావాలంటే వారికి రాష్ట్రీయప్రభుత్వాలందుబాటులో వుండాలి. రాష్ట్రీయప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో వుండాలంటే అవి దేశభాషల్లో నిర్వహించబడాలి. రాష్ట్రీయప్రభుత్వాలు దేశభాషల్లో నిర్వహించబడాలంటే అవి భాషాప్రయుక్తాలుగా వుండితీరాలి.

ఏతావతా: భారతీయులకు ఏకజాతీయతను కోరే ఎర్సికిన్ ప్రభువుగారు, భాషైకరాష్ట్రాలు కోరే భారతీయులు కూడా ఏకజాతీయతనే కోరుతున్నారనీ, భాషైకరాష్ట్రాలు అజాతీయతకు భంగకరాలు కావనీ గమనించకోరుతున్నాము.

కవిగారి షష్టిపూర్తి

విశాఖపట్నంలో కవిగారికి (మారేపల్లి రామచంద్రశాస్త్రి గారికి) షష్టిపూర్తిమహోత్సవం చాలా వైభవంగా జరిగింది.

ఋషులనాటి గురుశిష్యుల సంబంధం యెలా వుండేదో చూడాలంటే కవిగారినీ, విశాఖపట్నం మాండలికులనూ చూడాలి.

విశాఖపట్నం జిల్లాలో కవిగారికంటే గొప్పకవులున్నారు. గొప్పపండితులున్నారు. గొప్ప దేశసేవకులున్నారు. కవిగారి స్థితిని బట్టి ఘనిమల తారతమ్యం నిర్ణయించడానికి వీలులేదు; కాని వారుకూడా యెందరో వున్నారు; కాని అందరూ కవిగారంటే భక్తి చూపిస్తారు. వినయం కనపరుస్తారు. చెయ్యెత్తి మొక్కి ఆజ్ఞలు నిర్వర్తిస్తారు. [ఆదర్శమూర్తులు.

ఏమంటే! కవిగారి ప్రవర్తన అలాంటిది. జిల్లాకు అంతటికీ వారు

మరే జిల్లాలోనూ, మరెవరికీ యిలాంటి పదవి లేదు. ఇలాంటి కార్యక్షేత్రమున్నూ లేదు.

కవిగారు, కృష్ణాజిల్లాలో పుట్టారు. గోదావరిజిల్లాలో కొద్దిరోజులు పెరిగారు; కాని కౌమారం దాటకుండానే వారు విశాఖపట్నం ప్రవేశించారు.

మొత్తంమీద కవిగారి విద్యాపరిశ్రమ విశాఖపట్నంలోనే జరిగింది. వారి భావచక్రం విశాఖపట్నం యిసుకమీదనే తిరిగింది. వారి కార్యకలాప మంతా విశాఖపట్నంలో మూర్తీభవించింది. ఇలాగ వారి వయస్సు—వారి విజ్ఞానం—వారి ప్రభుమంత్రోత్సాహశక్తులు—అన్నీ విశాఖపట్నంలోనే పరిణతి పొందాయి.

కనకనే విశాఖపట్నం జిల్లావారు కవిగారికి షష్టిపూర్తిమహోత్సవం చెయ్యకుండా వుండలేకపోయారు.

వారి భక్తి అంతా ఆ మహోత్సవంలో వెల్లివిరిసింది.

విశాఖపట్నం పౌరకాంతలు—దేవతావిగ్రహాలకు మాత్రమే కుంభహారతు లిచ్చే అసూర్యంపశ్యలు మనుష్యులలో వొక్క కవిగారికి మాత్రమే మంగళహారతు లిచ్చారు.

డాబులు మరిగిన యితరజిల్లాల నాయకులు కవిగారి వున్నతి గ్రహించలేరు; కాని విశాఖపట్నంజిల్లాలో ఏవుద్యమం చూసినా దాని వెనక—ఏకార్యకూరుని చూసినా అతని వెనక—కవిగారి తేజస్సు అవలంబంగా వుంటుంది.

మేము నిజం చెబుతున్నాము.

కవిగారికీ, విశాఖపట్నం జిల్లాకీ చక్కగా కథ కలిసింది. కవిగారికీ, విశాఖపట్నం జిల్లాకీ అవినాభావం యేర్పడింది.

కవిగారు మరో జిల్లాలో నిలవలేరు. విశాఖపట్నంజిల్లావారు మరో గురువును భజించలేరు.

ఈ సన్నివేశం చాలా ముచ్చటగా వుంది.

ఏం? కవిగారంటే ఆజిల్లావారి కంతటి భక్తిప్రపత్తు లేమీ?

కవిగారికి వైభవం అక్కరలేదు. వారు తమ సన్నిహితులకు వుద్యోగాలు—దేశీయసంస్థల్లో కూడా సంపాదించిపెట్టా లని చూడరు. తమకంటే ఘనులు లేరని వారు గర్వించరు. అంతా తమ మాట వినా లని వారు అందలం యెక్కరు.

వారికి కావలసింది దేశసేవ. ఎవరితో చెప్పనా—ఆజ్ఞాపించినా వారు దేశసేవ చెయ్యవలసిందనే. ఇందులో కూడా విశేషం వుంది. తాము సొంతంగా సేవ చేస్తూనే వారితరులను చెయ్యమంటారు. కూడా రమ్మంటారు.

ఈ యోగ్యత తెనుగునాయకుల్లో చాలా తక్కువగా వుంది.

కవిగారు త్యాగమూర్తి.

కవిగారు విశుద్ధజీవనులు.

ఎలాంటివారికైనా వారికి సమస్కరించా లని బుద్ధిపుడుతుంది. వారి ఆజ్ఞలో వుండాలని సంకల్పం కలుగుతుంది.

మొన్న వారికి జరిగిన షష్టిపూర్తిమహోత్సవం వారి యోగ్యతకు తగినట్టుగానే జరిగింది.

హిందీ ముగ్ధుల కొక మంచిపాఠం

"మద్రాసు హైస్కూళ్లలో చదువుతున్న ఉత్తరదేశవిద్యార్థులు తమిళభాష గాని, తెనుగుభాష గాని రెండవభాషగ నేర్చుకొనుట చాల కష్టము గనుక వీరి కొరకు హిందీ రెండవభాషగ స్కూలుఫైనలు "ఏ" గ్రూపులో చేర్చవలసిన"దని విద్యాశాఖమంత్రిగారినీ, డైరక్టరుగారినీ, స్కూలుఫైనలు బోర్డువారినీ కోరుతూ ఎఫ్. చైరాలుగారి అధ్యక్షతక్రింద, మద్రాసులో, రాయపురంలో వున్న వుత్తరదేశీయులు సభచేసి తీర్మానించారు.

ఈ వుత్తరదేశీయులు జన్మభూమి విడిచి చాలా కష్టపడి యీ దక్షిణదేశానికి వచ్చారు. ఈవిజాతీయజనులమధ్య చాలా కష్టంతో కాపరాలు చేస్తున్నారు. అంతకంటే చాలాచాలా కష్టపడుతూ, వుద్యోగాలూ వర్తకమూ చేస్తూ ఈ దక్షిణదేశీయుల డబ్బు దోచుకుంటున్నారు. ఈ కష్టా లన్నీ వారు కిక్కురు మనకుండా భరిస్తున్నారు; కాని దక్షిణదేశభాషలు నేర్చుకోడం వారికి భరించరాని కష్టంగా వుంది.

తెలవనేర్చుకుంటే హిందీముగ్ధుల కింతకంటే కోరదాదెబ్బ యింకేం వుందీ?

దక్షిణదేశీయులు రెండుమూడుమాసాలు ఉత్తరదేశయాత్రలు చేసుకురావా లంటే హిందీ రాకపోతే లాభం లేదంటారు హిందీ ప్రచారకులు. కాని వుత్తరదేశీయులు ఇక్కడ కాపరంవుండి కూడా దక్షిణదేశభాషలు నేర్చుకోడాని కిష్టపడడం లేదు.

ధర్మంగానే వుంది. వారు మనతో కూడా తమభాషలోనే మాట్లాడతారు. మనం మనలో మనం కూడా వారి భాషతోనే మాట్లాడుకుంటాము.

మనమధ్య కాపరాలు చేస్తూవున్న వుత్తరదేశీయులకు మనవారి యీ భావదాస్యం గుర్తించడాని కెంతో కాలం అక్కరలేదు.

వారక్కడ కష్టపడిపోతారో అని వారికి సకలసౌకర్యాలూ కలిగించడానికి మనమే వారి భాష నేర్చుకుంటూ వుంటే వారిక మన భాష లెందుకు నేర్చుకోవాలి?

దక్షిణహిందీప్రచారసభ, మనవారికి, ఈ భావదాస్యం యింకా యెక్కువ చెయ్యడానికి పుట్టింది. కొద్దిరోజుల్లో మనభాషలు మనకే బరువని బోధించడానికి పనిచేస్తోంది. అచిరకాలంలోనే మనమాతృభాషలకు వురిశిక్ష విధించడానికి యెత్తులు వేస్తోంది.

మనవారు "మా మంచిపని చేస్తున్నా"రని వారిని ప్రోత్సహిస్తున్నారు.

స్వరాజ్యం సంపాదించడానికి కాంగ్రెస్సు అధ్యక్షుడు వచ్చి యీ మధ్య మనకి మంచి యోగ్యతనే వుపదేశించి వెళ్ళాడు.

అనవసరమూ అనుచితమూ కూడాను

"భారతభాగ్యశ్రేయోభివృద్ధికి హిందూమహమ్మదీయమైత్రి ముఖ్యావసరము గాన, స్త్రీలు సంపూర్ణసహాయసానుభూతిలో కృషి చేయవలెనని యీసభవారు కోరుచున్నారు"

గుంటూరిలో సమావేశమైన తొమ్మిదో ఆంధ్రరాష్ట్రమహిళామహాసభవారి తీర్మానమిది.

ఇవాళ, హిందూదేశానికి స్వాతంత్ర్యం సంపాదించవలసిన బాధ్యతలో మాహమ్మదీయులకు కూడా కొంత భాగం వుంది. హిందువులూ, మాహమ్మదీయులూ ఐకమత్యంగా వుంటే గాని స్వాతంత్ర్యం సాధ్యం కాదు.

ఈఐకమత్యాన్ని సాధించవలసిన బాధ్యత హిందువులకూ మాహమ్మదీయులకూ సమానంగానే వుంది; కాని మనవాళ్లు "మీస్నేహం మాకు కావా"లంటూ మహమ్మదీయులను బతిమాలుతున్నారు. "మీతో స్నేహంగా వుంటే మాకేం హెచ్చుసౌకర్యాలిస్తారూ?" అంటూ మాహమ్మదీయులు బేరమాడుతున్నారు.

ఇంతమాత్రమేనా?

తాము కోరినవన్నీ మనవాళ్లు వొప్పుకుంటూ వున్నకొద్దీ మాహమ్మదీయులు కొమ్మెక్కుతున్నారు.

ఇలాగ, గాంధిగారి సాచివ్యం వచ్చాక, ఈమైత్రి విషయంలో మనవాళ్లు పూర్తిగా తప్పుదారి తొక్కడంవల్ల మనలో పురుషులే సంపూర్ణసహాయసానుభూతితో కృషి చెయ్యలేకుండా వున్నారు. ఈస్థితిలో సంపూర్ణసహాయసానుభూతులు చూపుతూ మన స్త్రీ లేవిధంగా కృషిచెయ్యగలరూ?

మన స్త్రీలు కూడా సాయపడితే గాని సాధ్యం కాకపోవడానికిది మన సంఘంలో ప్రవేశపెట్టవలసిన సంస్కరణమా?

ఉత్తరదేశంలో, నేటికి కూడా రోజూరోజూ హిందూ స్త్రీలను చెరపడుతూనే వున్నవారి మైత్రి సంపాదించడానికి ఆంధ్ర స్త్రీలు సంపూర్ణసహాయసానుభూతులతో కృషిచెయ్యాలనడంలో ఔచిత్యం యేమేనా వుందా?

ఈసభవారు స్త్రీల వాగసత్వం మాట మరచిపోయారు. తాము శ్రద్ధ చేస్తే నిమిషాలలో తొలగిపోయే అస్పృశ్యత సంగతి స్మరించనే లేదు. ప్రజాహితజీవితంలో బాహాటంగా ప్రవేశించడానికి తమకు వీలులేకపోవడం కూడా వీరు మరచిపోయారు. ఈయిరవయ్యో శతాబ్దిలో కూడా తమ తోటి స్త్రీలకు కొందరికి గల గోషానిర్బంధం వీరికి తోచనే లేదు. పురుషులకుకంటే హెచ్చుగా తమకవసరమైన శరీరవ్యాయామం మాట వీరు గమనించనే లేదు. స్త్రీ తన వ్యక్తిత్వాన్ని సొంతంగా నిలుపుకోడానికి తగిన విద్యాశిక్షణాలు ఏర్పాటుచెయ్యకపోవడమే కాకుండా, పురుషులలోనే నిరుద్యోగిసంఖ్యను పెంచుతూ వున్న ఉభయభాషాప్రవీణేత్యాది పరీక్షలకే స్త్రీలను తయారుచేస్తూవున్న శారదానికేతనం వంటి సంస్థల కార్యక్రమంలో మార్పులు సూచించాలనే విషయంకూడా వీరు మరచిపోయారు.

కొత్త హిందూజాతిని తయారుచెయ్యడానికి తగిన యోగ్యత తమకు కలిగించగల యింకా అనేకసంస్కరణాలను కూడా మరచిపోయిన యీ ఆంధ్రరాష్ట్రమహిళామహాసభవారు, హిందూ స్త్రీలవల్ల ఎంతమాత్రమూ సాధ్యం కాని హిందూమాహమ్మదీయమైత్రి సాధించడానికి సంపూర్ణసహాయసానుభూతితో కృషిచెయ్యాలన్న తీర్మానవిషయంలో మాత్రం చాలా శ్రద్ధ చూపించారు.

మన స్త్రీల కృత్యవివేకం యిలా వుంది.

మనలో స్త్రీలే కాదు. పురుషులు కూడా యిలాగే అప్రస్తుత ప్రశంసలతో కాలహరణం చేస్తూ వుండడంవల్ల మనకు సఫలప్రయోజనాలేవీ సిద్ధించడం లేదు.

చిన్నతనంలో మొగపిల్లలూ ఆడపిల్లలూ కలిసి చదువుకోవడమే మంచిదనే తీర్మానంమీద యెంతో చర్చ సాగించిన ఆంధ్రమహిళలు ఈప్రస్తావాన్ని యెలా ప్రవేశపెట్టారో, యెందుకు తీర్మానించారో బోధపడ్డం లేదు.

ఇది యేమీ బాగా లేదు. తొమ్మిదో ఆంధ్రమహిళామహాసభకు ఈతీర్మానం కేవలమూ అనవసరం. అనుచితం కూడాను.

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

గత డిసెంబరు నాలుగో తేదీని ఆంధ్రపత్రికలో వొక లేఖ ప్రకటిస్తూ, శ్రీ వన్నెల లక్ష్మీనారాయణపంతులు గారు తెలుగు భాష వాఙ్మయం పండించవలసింది కాదనీ, తెలుగులో మనం పుస్తకాలు రాయవలసిన అగత్యం లేదనీ, హిందీలోనే మనకి వాఙ్మయం కావాలనీ, హిందీ వాఙ్మయం వృద్ధిచెయ్యవలసిన భారం వొక్క హిందూస్థానీల మీదనే పెట్టకూడదనీ చాలా దృఢంగా రాశారు. మొన్న మొన్న విశాఖపట్నంలో జరిగిన గ్రంథాలయ సేవకుల సభలో, గ్రంథాలయాలవారు హిందీని బహిష్కరించాలంటూ ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ యితర కారణాలతో బాటు ఈ కారణాన్ని కూడా మేము చూపించగా లక్ష్మీనారాయణపంతులు గారు ఆ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఏమేమిటో చెప్పారు; కాని దీనికి సమాధానం చెప్పలేదు.

చెప్పలేరు. మరొకప్పుడేనా వారు సావధానంగా చెబుతారని యెదురుచూస్తున్నాము.

* * * * *

ఆ సందర్భంలోనే తిల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారు మాట్లాడుతూ—అంటే తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ "గాంధిగారంటేనూ, కాంగ్రెస్సంటేనూ, కద్దరంటేనూ యిష్టం లేనివాళ్లు మాత్రమే హిందీ అంటే యిష్టపడరు" అని చెప్పారు. శాస్త్రిగారు గాంధిగారి మీదా, కాంగ్రెస్సుమీదా, కద్దరుమీదా తమకి ప్రేమ వుండడం వల్లనే హిందీని ప్రేమిస్తున్నారు. మనవాళ్ళంతా హిందీ నేర్చుకోవాలంటున్నారు.

చాలా బాగుంది.

* * * * *

రావిక్రింద లక్ష్మణరావుగారుకూడా తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, "స్త్రీమీద సవాల్" అని (తమకు లేనేలేని) మీసాలు దువ్వి, యెగురుతూ జబ్బలతోడా చరిచారు.

హిందీవ్యామోహం మనవారిలో మంచిఫలితాలే కలిగిస్తోంది.

సంపాదకుడు

మాధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులవారి సన్నిధికి—

అసిధారా శిరోమణీ! అనేక నమస్కారములు

౬. "గ్రామ్యవాదులు ప్రభుసాహాయ్యము నార్జించుకొని కొలది కాలము తమ వాదమున కెక్కువ బలము నార్జించుకొని యంతటితోడ తృప్తి నొందక గ్రాంథిక భాష నుపయోగింపరాదనియు, విద్యార్థులు తమ పరీక్షాసమయములందు ప్రశ్నపత్రములకు సమాధానపత్రములను వ్రాయునపుడు గ్రాంథికభాషలో వ్రాసిన యెడల నట్టి విద్యార్థులకు జయచిహ్నములను (మార్కుల) నీయరాదనియుం గూడ నొక రాజాజ్ఞను సంపాదించిరి"—ఇయ్యవసరంబునం దిబ్బుడుకల ప్రసంగ మేమిటికి? తమ యీ వచనరచనంబునకు నేప్రదేశంబున నేని, నెప్పట్టున నేని, నేరేని నొక్కరుండు జయచిహ్నం బేనిం బ్రసాదింప నోపుదురా?

౭. "మన యదృష్టవిశేషముచే మనకు స్వతంత్రమయిన యాంధ్ర విశ్వవిద్యాలయము ప్రభుత్వమువారిచేఁ గటాక్షింపఁబడినదని చెప్పుకొనుటయే గాని దాని సాయమున మన యాంధ్రభాష కట్టి యభివృద్ధియు జరుగుటలేదు"—ఆంధ్రభాష కెట్టి యభివృద్ధియు సమకూర్పఁ జాలని విశ్వవిద్యాలయంబు గటాక్షింపఁబడుట యన నేమి! యట్టి విశ్వవిద్యాలయంబు నిర్మింపఁబడుట యదృష్టవిశేషం బెట్టు లగు? "కటాక్షింపఁబడినదని చెప్పుకొనుటయే కాని" యిప్పట్టునం "జెప్పుకొనుటయే యేమయిన నశించినదియా? కటాక్షింపఁబడుటయే కాని" అని కాదా లిఖియింపవలయు? మఱియు మన యాంధ్రభాష కెట్టి యభివృద్ధియు జరుగుట లేదా, కలుగుట లేదా?

౮. "ఆక్స్ఫర్డు యూనివర్సిటీ" వలన మన యాంధ్రభాష కెంత లాభమో మన యాంధ్రవిశ్వవిద్యాలయమువలనను నట్టి లాభమే కల్గుచున్నది"—ఒకయెడ "నెంత" యని మఱియొకచో "నట్టి" యనం జెల్లెడినా? "ఎంత" "అంత" "ఎట్టి" "అట్టి" ఇట్టులం గాదా క్రమంబు?

౯. నైజాము రాజ్యములోని ఉస్మానియా కాలేజిలోని విద్యాభ్యాసపద్ధతి నింకొకటి గమనింపుఁడు. అచటఁ బఠనీయగ్రంథములు చాలవఱకు నుర్దూభాషలోనికి భాషాంతరీకరింపఁబడియే విద్యార్థులకుఁ గఱపఁబడుచున్నవి. అటుల భాషాంతరీకరింపఁబడని గ్రంథము లుపాధ్యాయులచే నుర్దూభాషలోనే విద్యార్థులకు బోధింపఁబడుచున్నవి. అందువలన నైజాము రాష్ట్రపు దేశభాష చక్కని పెంపు నొందుచున్నది"—ఇటం గమనింపందగినయది విద్యాభ్యాసపద్ధతియా, విద్యాబోధనపద్ధతియా? పఠనీయగ్రంథంబులు ఉర్దూభాషలోనికి భాషాంతరీకరింపఁబడుచున్నవియా, లేక భాషాంతరీకరింపఁబడినయవియే పఠనీయంబులుగ నిర్ణయింపఁబడుచున్నయవియా? ఉర్దూభాషలోనికి భాషాంతరీకరింపఁబడుచున్నవియా, అనువదింపఁబడుచున్నవియా? అటుల భాషాంతరీకరింపఁబడని గ్రంథము లుపాధ్యాయులచే నుర్దూభాషలోనే విద్యార్థులకు బోధింపఁబడుచున్నవి" అనిన భాషాంతరీకరింపఁబడియే బోధింపఁబడుచున్న వన్న మాటయే కాదె! మఱియు నైజామురాష్ట్రపు దేశభాష ఉర్దూభాషయా?

౧౦. "అటులనే మన యాంధ్రభాషవిషయమయి యాంధ్రవిశ్వవిద్యాలయాధికారులు, కళాశాలలలోని పఠనీయగ్రంథములను ఆంధ్రభాషలోనికిఁ బరివర్తించిరేని బాలురకుఁ గఱపవలయును"—ఈవాక్యంబు సమన్వయించి బోధింపఁగోరెద మహానుభావా!

గర్తపత్తనంబు
నేరండపుంబేట

ఇటుల నొక్కరుండు
జిజ్ఞాసువు

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు క్యాలికో యిండుతో—రెండుమాసముల కొక్కొక్కని నవల. నడుమ నడుమ చిన్న చిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0–4–0 చందాదారులు ఒకేసారి రు 7 8-0 ను ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజస్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11 ప్రేమసుందరి	1 8 0	25 కుంకుమభరణి	1 8 0	39 అగ్రహారము	1 8 0
12 చోరశిఖామణి	1 8 0	26 జాగిలము	1 8 0	40 ఛిన్నహస్తము (1 వ భాగము)	1 8 0
13 లక్ష్మీప్రసాదము	1 8 0	27 మొగలాయీదర్బారు 2 భా॥	1 8 0	41 ఛిన్నహస్తము (2 వ భాగము)	1 8 0
14 హత్యారహస్యము	1 8 0	28 సరస్వతి	1 8 0	42 కంకణరహస్యము	1 8 0
15 ఫాస్టు (1 వ భాగము)	1 8 0	29 ఆనందాభాయి	1 8 0	43 సంజీవి (1 వ భాగము)	1 8 0
16 ఫాస్టు (2 వ భాగము)	1 8 0	30 హత్యాన్వేషణము	1 8 0	44 సంజీవి (2 వ భాగము)	1 8 0
17 కుముద్వతి	1 8 0	31 మొగలాయీదర్బారు 3 భా॥	1 8 0	45 వ్రజరాణి	1 8 0
18 చిన్నకోడలు	1 8 0	32 గంగ	1 8 0	46 హత్యాభ్రమ	1 8 0
19 రహస్యభేదనము	1 8 0	33 మొగలాయీదర్బారు 4 భా॥	1 8 0	47 కాశీఖండము	1 8 0
20 సింహగడము	1 8 0	34 కోహినూరు	1 8 0	48 సేవాశ్రమము (1 వ భాగము)	1 8 0
21 మణిహారము	1 8 0	35 ఆటీన్ మహేలా	1 8 0	49 సేవాశ్రమము (2 వ భాగము)	1 8 0
22 మొగలాయీదర్బారు 1 భా॥	1 8 0	36 అపరిచిత	1 8 0	50 దాసీకన్య	1 8 0
23 ఘటనాచక్రము	1 8 0	37 అంతఃపురము (1 వ భాగము)	1 8 0		
24 రాజసుందరి	1 8 0	38 అంతఃపురము (2 వ భాగము)	1 8 0		

అనుబంధములు

1 మృత్యురంగిణి	0 12 0	9 యమునాబాయి	1 0 0	17 లలిత	1 0 0
2 అభాగిని	0 12 0	10 శ్యామల	1 0 0	18 పెండ్లిదండ	1 0 0
3 ఛద్మవేషి	0 12 0	11 కాంతంకథలు (చిన్నకథలు)	1 0 0	19 కథావళి	1 0 0
4 విదురుని యుపదేశములు	1 0 0	12 కాలసర్పి	1 0 0	20 నాలుగుకథలు	1 0 0
5 కాంచనమాల	1 0 0	13 భారతకథాసారం	1 0 0	21 నీతిప్రబోధిక	1 0 0
6 సీమంతిని	1 0 0	14 కథాకల్పవల్లి (చిన్నకథలు)	1 0 0	22 ఆదర్శము (1 వ భాగము)	0 12 0
7 సుశీల	1 0 0	15 అరక్షణీయ	1 0 0	23 ఉదంకుడు	0 12 0
8 శశిరేఖ	1 0 0	16 మాధవి	1 0 0	24 భేతాళకథలు	0 12 0

నాటకములు

1 మార్కండేయ	0 12 0	5 షాజహాను	1 0 0	9 దంపతులు	1 0 0
2 అహల్యాశాపవిమోచనము	0 12 0	6 నూర్జహాను	1 0 0	10 విజయవిజయం	1 0 0
3 మీవారుపతనము	1 0 0	7 దుర్గాదాసు	1 0 0	11 భక్తనుచేల	1 0 0
4 వరమాల	1 0 0	8 చంద్రగుప్త	1 0 0		

 ఈ గ్రంథములు రాజమండ్రీలో కళాభివర్ధనీ పరిషత్తులలోను దొరకును.

కుంకుమపూవు :— కాశ్మీరజ - కుంకుమ — Corcus–Salivus. Eng. Saffron.

స్వరూపము — ఇది కాశ్మీర దేశమునందును, హీరా దేశమునందును పుట్టు సుగంధద్రవ్యము. దీని కేసరము లెఱ్ఱగను, కొంచెము తెల్లగను యుండును. రంగు వేయబడిన కృత్రిమ కుంకుమపువ్వు బజారులో గలదు. కుంకుమపువ్వు చేతిలో నలిపిన రంగంటుకొనక యుండినచో నది, అసలైనదని తెలియవలెను. నీటిలో వేసిన నీరు యెఱ్ఱబడక యుండిన నది శ్రేష్ఠమైనది. అసలైన కుంకుమపూవు కొంచెము చమురుగలిగి యుండును.

గుణములు — ఇది కారము, చేదు, రుచులు గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమున కారపు రుచిగ మారును. లఘుగుణము. వాతకఫములు హరించును. దగ్గులు కట్టును. విషదోషములు శమించును. కంఠరోగములు, తలనొప్పులు పోవును. వీర్యవృద్ధియు ధాతుపుష్టియును గలిగించును. ముక్కు, చెవి, కన్ను, నోరు, శిరస్సు మొదలగు నూర్ధ్వజత్రుగత రోగములను శమింపజేయును.

ప్రయోగము — అశ్మరీ-కృఛ్రములకు :— కుంకుమపూవు ద్రాక్ష రసముతో కలిపి త్రాగిన సర్వ కృచ్రములు, అశ్మరులు శమించును. (చి. 26 అ. చరకము.)

మూత్రరోధజ-ఉదావర్తమునకు:—కుంకుమపూవు కషాయమును లోనికి త్రాగిన ఉదావర్తము తగ్గును.

మూత్రాఘాతమునకు :—కుంకుమపూవు మెత్తగా నూరి నీటిలో కలిపి దానిలో తేనెవేసి రాత్రి నిలవయుంచి ప్రాతఃకాలమున త్రాగిన మూత్ర కృఛ్రములు తప్పక శమించును. (59 అ. సుశ్రుతము)

శిరోరోగములకు :—కుంకుమపూవును పంచదారయును గలిపి ఆవునేతితో వేచి నస్యము చేయించి యుపయోగించిన కనుబొమలమధ్యను, కణతలయందును, నేత్రములయందును, చెవులయందును, సూర్యావర్తకమను శూలయు నశించును. (చక్రదత్త)

బొల్లికి :—రేలవేరు నీటిలో నఱగదీసి ఆగంధములో కుంకుమపూవు కలిపి బొల్లికి రాసిన బొల్లులు తగ్గును. ముఖముపై మొటిమలుకూడ తగ్గును.

ప్రసవస్త్రీ మైలరక్తశోధనకు :—రెండు చిన్నముల కుంకుమపూవును 6 మిరియములును కలిపి నీళ్లతో నూరి ప్రసవస్త్రీ కిచ్చిన గర్భశోధన మొనరించి మైలరక్తమును వెడలించును. జ్వరమును కూడ రాకుండ కాపాడును.

నేత్రరోగములకు :— ఇండుబగింజ గంధములో కుంకుమపూవు కలిపి కంటిచుట్టును పట్టువేసిన కంటివ్యాధులు తగ్గును. మరియు నిమ్మపండ్ల రసములో కరక్కాయ అరగదీసి దానిలో కుంకుమపూవు కలిపి కంటిచుట్టు పట్టువేసిన నేత్రరోగములు తగ్గును.

Reg. N. M. 3048

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలుగు సకలమూత్రనాళివ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులము రు 20_0_0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. ఫ్రూఫ్ యిచ్చెదము.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24-0-0. 60 మాత్రలు రు 10-0-0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము
చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు దివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టముగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలమునుండి బాధించు మొండిరోగములు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండు ఔషధములు కలిపి సేవించవలెను.

నెలకు రు 13--12--0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూలగుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4--0--0.

చిరునామా :---వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము, హెడ్డాఫీసు:_చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు :--1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

PRABUDDHANDHRA

ఆధునికాంధ్ర వాఙ్మయము

మావద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరకును. రూ॥కు తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి. గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ_చరిత్ర		౦	౧౨
రక్షాబంధనము_డిటెక్టివునవల		౧	౦
శ్మశానవాటిక_డిటెక్టివునవల		౦	౧౨
మిధునానురాగము_చారిత్రకనవల		౧	౦
అనాథబాలిక_సాంసారికనవల		౧	౬
వారకాంత—నాటకము		౦	౧౨
విజయనగరరాజుల కథలు		౧	౨
చిత్తూరురాజులకథలు		౧	౩
ఢిల్లీచక్రవర్తులకథలు		౧	౩
గోల్కొండనవాబుల కథలు		౧	౨
శృంఖల_విమర్శగ్రంథము		౦	౧౨

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౦
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య	డిటో	౧	౦
చిత్తవృత్తి	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంస విమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కొత్తల్లుడు	ప్రహసనము	౦	౮
పిసినిగొట్టు	డిటో	౦	౮
జగన్నాథమాహాత్మ్యము-ప్రబంధము		౦	౧౨

☞ వలయువారు —కలాభివర్ధనీ పరిషత్తు, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి

రాజమహేంద్రవరము : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రితమై శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. ౯-౬-౧౯౩౫